# మమకారం వుంటే?



రచన:

బ్రహ్మర్షి

తటవర్తి వీర రాఘవరావు

# మమకారం వుంటే?



**రచన & ప్రచురణ: బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు, B.Sc.,**

మొదటి ముద్రణ : మే, 2026
ప్రతులు : 1,000

**వెల : రూ. 60/-**

**పుస్తకముల కొరకు :-**
**తటవర్తి వీరరాఘవరావు,**
**తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.**
**సెల్ : 94901 71853, 9440309812**

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) బుద్ధుని పంచశీలాలు | - | రూ.70/- |
| 9) ఆత్మ జ్ఞానం పొందలేకపోవడానికి కారణం? | - | రూ.70/- |
| 10) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.60/- |
| 11) గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 12) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 13) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 14) పంచకోశాలు | - | రూ.60/- |
| 15) మనస్సు యొక్క స్థితులు | - | రూ.60/- |
| 16) ధార్మిక జీవితం అంటే? | - | రూ.60/- |
| 17) జీవితం ధన్యం చేసుకోవాలంటే? | - | రూ.60/- |
| 18) దుఃఖానికి కారణం | - | రూ.60/- |
| 18) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 19) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 20) చిత్తం శాంతిగా వుండాలంటే? | - | రూ.50/- |
| 21) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |
| 22) జీవితంలో విజయం సాధించాలంటే? | - | రూ.40/- |

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**
**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**
**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |

# “మమకారం పోవాలంటే?”

ఆధ్యాత్మికంగా ఎదగాలన్నా, జీవితంలో దుఃఖం లేకుండా జీవించాలన్నా ‘‘మమకారం’’ అన్నది ఉండకూడదు, మమకారాన్ని అధిగమించాలి. ఎవరైతే అలా జీవిస్తారో జీవితంలో ఆనందంగా జీవిస్తారు, దుఃఖపడరు.

ఈ మమకారం ఎంత ఎక్కువ ఉంటే వాళ్ళ ఆధ్యాత్మిక ఎదుగుదలకి అంత అవరోధం. కారణం ఏమిటంటే అందరూ ఆత్మలమే. అందరూ భూమి మీదకు వచ్చింది ఆత్మ ఎదుగుదల కోసమే! మరి వచ్చిన తర్వాత ఇక్కడ ఎన్నో అవరోధాలు ఉంటాయి, వాటన్నిటిని అధిగమిస్తే తప్ప “ఆత్మ ఎదుగుదలకి” అవకాశం ఉండదు. అందుచేత ముఖ్యంగా ఈ రెండు పోవాలి. 1.మమకారం, 2.అహంకారము.

ఇందులో నేను అనేటటువంటి అహంకారం, నాది అనేటువంటి మమకారం రెండు పోవాలి.

ఎవరైతే ఇది అర్థం చేసుకుంటారో, దీంట్లో నుంచి బయట పడడానికి ప్రయత్నం చేస్తారో ఖచ్చితంగా ఆధ్యాత్మికంగా ఎంతో ఎదుగుతారు. అందుచేత ముందు ఈ మమకారం గురించి కొంత తెలుసుకుందాం. ఈ మమకారం ఎందుకు కలుగుతుంది? అలాగే ఈ మమకారాన్ని అధిగమించాలంటే ఏం చేయాలి? ఈ విషయాలన్నీ కూడా తెలుసుకుందాం.

**మమకారము:-**

సహజంగా ఈడు రాగానే ఎవరికైనా కామాగ్ని ప్రజ్వరిల్లుతుంది అంటే కోరిక కలుగుతుంది. స్త్రీకి పురుషుడి మీద, పురుషుడికి స్త్రీ మీద కోరిక కలుగుతుంది. అందుచేత ఆ కామాగ్నిని చల్లార్చడానికి తోడు కోసం చూస్తారు. అంతేకాదు తోడు కూడా సంపాదించుకుంటారు, కానీ తోడు దొరికినంత మాత్రాన ప్రయోజనం ఉండదు. అక్కడి నుంచి ఇంకా ఎన్నో

సంపాదించుకునే ప్రయత్నం చేస్తారు.

ఎందుచేతనంటే తోడు దొరికింది. తోడు అంటే భర్త భార్యను, భార్య భర్తను సంపాదించుకున్నాక మరి ఇంకా ఎన్నో కోరికలు ఉంటాయి, సరదాలు ఉంటాయి, వాటి కోసం కూడా ప్రయత్నం చేస్తారు.

వాళ్ళకు ఈ కోరికలన్నీ తీరాలంటే ఉన్న ధనం సరిపోదు. దానికోసం అంటే సంపాదన కోసం ప్రయత్నం చేస్తారు. అలా మెల్లి మెల్లిగా వారికి బంధాలు పెరుగుతాయి అంటే పిల్లలు పుడతారు, బంధువులు పెరుగుతారు.

అలా పెరిగి వారితో ఉండడం వల్ల, కలిసి జీవించడం వల్ల మెల్లిమెల్లిగా వాళ్ళందరి మీద “మమకారం” పెరుగుతుంది. వాళ్ళని ఇంకా సుఖపెట్టాలని వాళ్ళతో సరదాగా గడపాలని కోరుకుంటూ ఉంటారు. దానికి ధనం సంపాదించడం, ఆ ధనంతో పాటు ఇంకా ఆస్తులు, ఇంకా రకరకాలైనటు వంటి భోగ భాగ్యాలు ఇలా ఎన్నో సమకూర్చుకోవడం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు.

అలా ఇల్లు కడతారు, పొలాలు కొంటారు, డబ్బు సంపాదిస్తూ ఉంటారు. ఇవన్నీ పెంచుకుంటూ ఉంటే వాటి మీద కూడా మమకారం పెరుగుతుంది అంటే అవన్నీ నావే కదా? మరి తానే సంపాదించుకున్నప్పుడు తనవే అవుతాయి కదా? అలాగే ఆ భార్య, ఆ భర్త నా వారు అనుకుంటారు, ఆ పిల్లలు నావాళ్ళు అనుకుంటారు.

వాళ్ళతో కలిసి జీవించడం వల్ల, సరదాగా గడుపుతూ ఉండడం వల్ల వాళ్ళ మీద ఎంతో మమకారం పెరిగిపోతూ ఉంటుంది. అది చివరికి విడదీయలేని అనుబంధంగా ఏర్పడుతుంది. అలా ఎన్నెన్నో సంపాదించడం, వాటిని పెంచుకోవడం, వాటి మీద కూడా మమకారం పెంచుకోవడం జరుగుతుంది. అంతేకాదు ఇవన్నీ చేయడం వాళ్ళంతా దూరం అవుతారేమో అనే భయం కూడా పెరుగుతూ ఉంటుంది.

సహజంగా వీళ్ళ కుటుంబంలో ఎవరికైనా రోగాలు కానీ, సమస్యలు కానీ వస్తే చాలా తల్లడిల్లిపోతారు, తట్టుకోలేరు. ఒక్కొక్కసారి అలా వాళ్ళకేమైనా సమస్యలు వస్తే మరి వీళ్ళు కూడా బాధపడుతూ ఉంటారు. వాళ్ళకు వచ్చినవి తనకే వచ్చినట్టు ఫీల్ అవుతూ ఉంటారు.

మరి ఈ రకంగా ఎందుకు జరుగుతుంది అంటే? మమకారం ఉండటంవల్ల. అవే కాదు వీళ్ళందరి కోసం, వీటన్నిటి కోసం చేయకూడని పనులు చేస్తారు, తప్పులు చేస్తారు, కష్టాలు వస్తాయి. ఇవన్నీ ఆధ్యాత్మికమైన టువంటి ఎదుగుదలకు ఎంతో ఆటంకమవుతుంది.

ఎవరినైనా ధ్యానం చేయమంటే ఏం చెప్పమంటావు.. ధ్యానం చేయాలని ఉంది కానీ మరి ఈ సంసారం, ఈ బాధ్యతలువల్ల నాకు వీలు అవ్వటంలేదు. ఈ బాధ్యతలన్నీ తీరిపోతే నేను ధ్యానం బాగా చేసుకో గలుగుతాను అని చెప్తూ ఉంటారు.

అలా కొంతమంది చేయగలిగినా కూడా, అవకాశం ఉన్నా కూడా వీటన్నిటి వల్ల చేయలేకపోతున్నారు. ఇవన్నీ ఎందుకు? అంటే వాళ్ళ మీద మమకారం. ఇప్పుడు చూడండి పిల్లలు ఉంటారు మరి ధ్యానం చేయమంటే వాళ్ళు మా పిల్లలు ఇంకా ఎదగలేదు, వాళ్ళకి పెళ్ళిళ్ళు కాలేదు, వాళ్ళ చదువులు అవ్వలేదు. ఎలా వీలవుతుంది అని అంటారు. అవి అయిపోతే ఇంక మాకు ఏ గొడవా లేదు. మాకు ఈ పని తప్ప ఇంకో పనేమీ ఉండదు అంటారు.

కొంతమంది పిల్లలకి పెళ్ళిళ్ళు చేసిన తర్వాత సాధనలు చేస్తారా? అంటే చేయరు. మెల్లిగా వీళ్ళకి మనవలు పుడతారు. మళ్ళీ వాళ్ళ బరువు, బాధ్యతలు వీళ్ళ మీద పడతాయి.

ఎప్పుడైతే వీళ్ళ మీద పడ్డాయో వాళ్ళు ఏమనుకుంటారంటే? ఏముంది ఆ పిల్లలు కొంచెం ఎదిగి వాళ్ళ బరువు బాధ్యతలు తీరితే ఆ ఇబ్బందులు ఉండవు కదా?

ఇలా ఒక పిల్లవాడు అయిపోతే ఇంకో పిల్లవాడో, ఇంకో పిల్ల మరి ఇలాగ అయ్యేసరికి చివరికి వీళ్ళకి వయసు పెరిగి ధ్యానం చేద్దామన్నా, ఆధ్యాత్మిక ఎదుగుదలకి చూసుకుందామన్నా అవకాశం ఉండదు, ఇదంతా మమకారం వల్లే జరుగుతుంది.

నిజంగా మమకారం లేకపోతే వాళ్ళ జీవితం వాళ్ళు చూసుకోగలరు కానీ అదంతా తమదే అన్నట్టుగా దాని మీదే ఎక్కువ దృష్టి పెడతారు. పెద్దలు ఏమంటారంటే? "పక్షి, పిల్లలకి రెక్కలు వచ్చాక దాన్ని వదిలేస్తుంది." దానికి రెక్కలు వచ్చేదాకా తనే పోషిస్తుంది. రెక్కలు వచ్చాక దాని బ్రతుకు అదే బ్రతకాలన్నట్టు వదిలేస్తుంది అంటారు.

ఇంకా కొన్ని గ్రద్దలు, కొన్ని రకాలైనటువంటి పక్షులు ముక్కులతో పొడిచి గూడు నుంచి గెంటేస్తాయి, కానీ ఇంక వాటిని పోషించవు. అదే మానవులైతే ఈ మమకారం వల్ల వాళ్ళంతట వాళ్ళు బ్రతకగలిగినా ఏమైపోతారో అని, ఏం జరుగుతుందో అని, వాళ్ళు సరిగ్గా వ్యాపారం చేసుకోగలరో లేకపోతే కుటుంబాన్ని పోషించగలరో, లేదో అనేటువంటి సందేహంతో వాళ్ళమీదే ప్రేమ, అభిమానం అన్నీ చూపిస్తూ తాను చేయవలసిన సాధన మీద దృష్టి పెట్టరు.

కానీ "నేను ఆత్మను అన్నది అర్థం చేసుకుంటే, నా ఎదుగుదల కోసమే భూమిమీదకు వచ్చాను, నేనే కాదు వాళ్ళూ ఆత్మలే, వాళ్ళు వాళ్ళ ఎదుగుదల కోసం భూమిమీదకు వచ్చారు. నా పని నేను చేసుకోవాలి అని అనుకుని సాధన చేయడం, దానితో పాటు జ్ఞానాన్ని సంపాదించుకోవడం చేస్తూ ఉంటారు, దాని మీదే దృష్టి పెడతారు.

అంతేకానీ ఇంకా సంపాదిస్తూ, ఆ పిల్లలకే ఇస్తూ, తన బాధ్యత అనుకుంటూ, ఇంకా రాత్రీ పగలు ఆ పనిమీదే ఉంటే ఆత్మైన తన గురించి ఎప్పుడు ఆలోచిస్తారు? చాలామంది ఉద్యోగాలు చేస్తారు, రిటైర్మెంట్ అయి

పోతారు అయినా సరే ఇంకో జాబ్ చేస్తారు. ఇంట్లో హాయిగా కూర్చుని సాధన చేసుకోవచ్చు కానీ చేసుకోరు.

ఏం చేస్తారంటే ఇంకా ఏదో ఒక వ్యాపారమో, ప్రొఫెషనల్ గా ఏదో ఒకటి సైడ్ వర్క్ చేసుకుంటూ ఉంటారు. అలా ఎంతో కొంత ధనం సంపాదించుకోవచ్చు అంటారు. ఇంకా ఏమంటారంటే నాకు తోచటం లేదు, ఇన్నాళ్ళు చేశాను, నేను ఇప్పుడు ఖాళీగా ఎలా కూర్చోను అని అంటారు.

నిజంగా తోచకపోతే ఈ ఆధ్యాత్మిక మార్గంలో ఎంతో చేసుకోవచ్చు అంటే ధ్యానం చేయెచ్చు. ఖాళీగా ఉంటే ఎంచక్కా ఎన్ని గంటలైనా ధ్యానం చేసుకోవచ్చు, లేకపోతే పుస్తకాలు చదవొచ్చు. ఇంకా గొప్ప గొప్ప వాళ్ళ సందేశాలు కూడా వినవచ్చు.

ఇప్పుడు మన అదృష్టం కొద్ది పి.ఎం.సి. ఛానల్ అలాగే యూట్యూబ్‌లో ఎన్నో సందేశాలు, ఎంతో మంది ఇచ్చేటటువంటి ఎన్నో జ్ఞాన సందేశాలు వస్తున్నాయి. ఖాళీగా ఉన్నప్పుడు వీటిని కూడా వింటూ జ్ఞానాన్ని పెంచుకునే ప్రయత్నం చేయొచ్చు. ఎందుచేతనంటే ఆత్మైన మీరు లాభం పొందాలి అంటే అంతులేని జ్ఞానం పొందాలి. ఎంత జ్ఞానం పొందితే మీరు అంత గొప్పవాళ్ళైనట్టు నట్టు లెక్క.

అందుచేత ఖాళీగా ఉన్న టైంలో ఇవన్నీ చేయొచ్చు. అలాగే మీరు ఉన్న స్థాయిలో మీరు చేసే సేవలు కూడా చేయొచ్చు. శారీరకంగా లేకపోతే, సమయపరంగా, లేకపోతే ధనపరంగా, లేకపోతే ఏదో రకంగా ఈ సేవల్లో పాల్గొని ఎప్పుడైతే ఈ పనులన్నీ చేస్తూ ఉంటారో ఆత్మపరంగా మీరు ఎంతో ఉన్నత స్థితికి వెళ్తారు, ఎంతో జ్ఞానాన్ని కూడా సంపాదించుకోగలుగుతారు.

పత్రిగారు అందుకే ఈ నాలుగు చేయమంటారు. ముఖ్యంగా వీటిని ఆధ్యాత్మిక త్రిరత్నాలు అంటారు. శంకరాచార్యుల వారు కానీ, పత్రిగారు కానీ ఇంకా గొప్పవాళ్ళు కానీ సాధన, స్వాధ్యాయం, సాంగత్యం, దానికి తోడు

ఆత్మ మార్గంలో సేవ కూడా చేస్తే ఇంకా గొప్ప లాభం పొందగలుగుతారని చెప్పడం జరిగింది.

ఆయన ఏమంటారంటే "పంచింది పెంచబడుతుంది" అని చెప్తారు అంటే ధనం పంచితే ధనం పెరుగుతుంది, ఆనందం పంచితే ఆనందం పెరుగుతుంది. అలాగే జ్ఞానాన్ని పంచితే మీ జ్ఞానం కూడా పెరుగుతుంది. అందుచేత ఇవన్నీ పంచమనే పత్రిగారు మనకి చెప్తూ ఉంటారు.

ఈ రకంగా చేయాలి అంటే బంధాలలో నుంచి కొంచెం బయట పడాలి, వాటిని ఏం వదలక్కర్లేదు. వాళ్ళని వాళ్ళ పనులు చేసుకోమని, కొంచెం దీనిమీద దృష్టి పెడితే ఆటోమేటిక్ గా జీవితంలో ఎంతో లాభం పొందుతారు.

రిటైర్మెంట్ అయ్యారు అంటే దాదాపు 60 సంవత్సరాలు కుటుంబం కోసం, భార్య కోసం, భర్త కోసం అంటే అందరి కోసం బంధువుల కోసం జీవితాన్నే వెచ్చించారు, కనీసం ఈ అరవై సంవత్సరాలు వచ్చిన తర్వాతైనా తనకోసం అంటే ఆత్మ కోసం ఆలోచించాలి కదా? ఆత్మ లాభానికి ఏదైనా కృషి చేయాలి కదా?

ఏమీ చేయకపోతే మరి శరీరం వదిలిన తర్వాత పైకి వెళ్ళాక నాయనా! ఏం చేశావు అంటే ఏం చెప్తారు? అందుచేత ఇది ప్రతీ ఒక్కరు అర్థం చేసుకోవాలి, అర్థం చేసుకుంటేనే ఇదంతా తెలుస్తుంది.

చాలామందిని చూస్తే 60 ఏళ్ళు వస్తాయి, అప్పటిదాకా కష్టపడ్డారు, సంపాదించారు, పిల్లలు చూసుకుంటాం అన్నా కూడా వ్యాపారాలు వదిలి పెట్టరు, ఏమైపోతారో అనే భయం, కారణం "మమకారం."

ఆ మమకారమే లేకపోతే మరి ఖచ్చితంగా వాళ్ళు ఎందుకు చేయరు? చేసుకుంటారు. ఒకవేళ కొద్దిగా నష్టం వచ్చినా కూడా అనుభవం వస్తుంది, తర్వాత అంతకన్నా గొప్పగా చేసుకుంటారు అని భావిస్తారు. కారణం ఎవరికి వాళ్ళు తమ జీవితాన్ని ఎంచుకొని వస్తారు, దానికి అనుగుణంగానే జీవిస్తారు.

అంతేకాని తల్లిదండ్రులు చెప్పినట్టు జీవించరు.

సాధారణంగా తల్లిదండ్రులు మా వాళ్ళు ఇలా ఉంటే బాగుంటుంది, అలా ఉంటే బాగుంటుంది అని అనుకుంటారు. కానీ ఎంత అనుకున్నా వాళ్ళు నిర్ణయించుకు వచ్చిన దాని ప్రకారమే వాళ్ళ జీవితం ఉంటుంది కానీ వీళ్ళు అనుకున్నట్టు ఉండదు. అందుచేత ఎవరు వదలగలరంటే "మమకారం లేని వాళ్ళు వదలగలరు."

ఇలాంటి విషయాలు పత్రిగారు మనకు ఎన్నో చెప్తూ ఉంటారు. మీ బాధ్యత ఎక్కడ వరకు అంటే కొంతవరకే. వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడే స్థాయికి వచ్చేదాకా నువ్వు చూడాలి, తర్వాత వాళ్ళ పని వాళ్ళే చూసుకోవాలి. ఆధ్యాత్మిక ఎదుగుదలకి మానేసి, జ్ఞాన సంపాదన మానేసి ఎంతసేపు ఇంకా కుటుంబము, సంపాదన, ఈ సంసారం అంటూ కూర్చుంటే ఎవరు నష్టపోతారు? ఆలోచించండి.

చాలామంది ఈ జ్ఞాన మార్గంలోకి పూర్వ జన్మ సుకృతం ఉంటేగాని రాలేరు. అలా వచ్చి కూడా ఈ మమకారం వల్ల ఆ స్థాయికి ఎదగలేక పోతున్నారు. తనకు కావలసింది సంపాదించు కోలేకపోతున్నారు, ఆ జన్మను వృధా చేసుకుని ఎంతో నష్టపోతున్నారు.

ఇంకా అన్నీ సంపాదించడం వల్ల, ఆ వ్యవహారాల్లో పడడం వల్ల, వాటి కోసం చేయకూడని పనులు చేయడం వల్ల జీవితంలో కష్టాలు, సమస్యలు వస్తూ ఉంటాయి. అప్పుడు రోగం తగ్గిపోతే, సమస్య పోతే నాకు వేరే పని ఉండదు. నేను ధ్యానం చేసుకుంటాను అని అనుకుంటారు. కానీ అది పోతే ఇంకోటి వస్తుంది, ఇంకోటి పోతే ఇంకోటి వస్తుంది.

వీళ్ళకి చేసే అవకాశమే ఉండదు. మెల్లిమెల్లిగా వయసు పెరిగి వాళ్ళు సాధన చేద్దామన్నా, ధ్యానం చేద్దామన్నా వాళ్ళకి అవకాశం ఉండదు. ఇప్పుడు నాకు ఎంతో మంది ఫోన్లు చేస్తున్నారు. ఏమండీ మా వయసు 70

సంవత్సరాలు ధ్యానంలో కూర్చోలేకపోతున్నామండి అని చెప్తూ ఉంటారు. ఎందుకు కూర్చోలేకపోతున్నారు అంటే వయసే కారణం.

ఎవ్వరికైనా సరే ఆధ్యాత్మికంగా ఎదగాలి అన్నా, ఇటువంటి సాధనలు చేయాలి అన్నా, ఈ జ్ఞానం సంపాదించాలి అన్నా యవ్వనమే గొప్ప అవకాశం.

ఆ యవ్వనంలోనే డబ్బైనా సంపాదిస్తాడు, జ్ఞానమైనా సంపాదిస్తాడు, ఏదైనా సంపాదిస్తాడు. మరి అటువంటి యవ్వనం వృధాగా గడిపేసి, ఆత్మ ఎదుగుదలకు ఉపయోగించకపోతే జీవితాన్ని నష్ట పెట్టుకున్నట్టే! వచ్చిన అవకాశాన్ని కోల్పోయినట్టే లెక్క!

ఒక్కసారి ఆలోచించండి. ఇంత నష్టం ఎందుకు జరిగింది అంటే మమకారమే. అందుకే మమకారం ఉండకూడదు అని చెప్తూ ఉంటారు. సంసారంతో ఉండొచ్చు కానీ వారి మీద మమకారం ఉండకూడదు.

ఇక్కడ మమకారం ఉండకూడదు అంటే వాళ్ళని వదిలేయమని కాదు, వాళ్ళకి దూరమైపోమ్మని కాదు, వాళ్ళతో సంసారం చేయొద్దని కాదు, సంసార సుఖాలు అనుభవించ వద్దని కాదు. అన్నీ చేసుకోండి కానీ వాళ్ళ మీద మమకారం పోవాలి, ఉండకూడదు.

ఇవన్నీ మీకు ఎలా అర్థమవుతాయి అంటే? "నేను ఎవరు?", "నా తల్లి ఎవరు?", "నా తండ్రి ఎవరు?", "నా భార్య ఎవరు?", "నా పిల్లలు ఎవరు?", "నా భర్త ఎవరు?" అని ప్రశ్నలు వేసుకొని వాటికి సమాధానం రాబట్టుకోవాలి. ఎప్పుడైతే ఈ ప్రశ్నలు వేసుకొని దానికి అనుగుణంగా అధ్యయనం చేస్తారో అప్పుడు "నేను ఆత్మను" అన్నది తెలుస్తుంది.

నేను ఇహలోకవాసిని కాదు అంటే ఈ భూలోకానికి చెందినదాన్ని కాదు, చెందినవాడిని కాదు. నేను పరలోకవాసిని అంటే నేను ఆ పరలోకం నుంచి ఈ లోకానికి వచ్చిన వాడిని అన్నది అర్థమవుతుంది. మరి నేను దేనికి ఆ పరలోకం నుంచి వచ్చాను? అంటే "ఇంకా ఉన్నతమైన లోకాలు చేరు

కోవడానికి, ఉన్నత స్థితి పొందడానికి అన్నది కూడా అర్థమవుతుంది.”

అలా ప్రతీఒక్కరు ఎవరికి వారు భూమి మీదకి వచ్చినవాళ్ళే. నిజంగా చూస్తే అసలు ఒకరికి ఒకరికి సంబంధమే ఉండదు. ఇక్కడ దేహం తీసుకున్నాక ఒకటయ్యారు కానీ ఆత్మలు అన్నవి సృష్టిలో కోటాను కోట్లు లోకాలు ఉన్నాయి. కోటాను కోట్ల లోకాల్లో ఎవరు ఏ లోకాలనుంచో వచ్చారు? తాత్కాలికంగా కలిశారు అంతే, అంతకన్నా ఏం లేదు!

వాళ్ళు కొన్నాళ్ళు ఉంటారు, సంపాదించవలసిన అనుభవాలు సంపాదించుకుంటారు, పాఠాలు నేర్చుకుంటారు, జ్ఞానాన్ని పెంచుకుంటారు. చేయవలసిన సాధనలు చేస్తారు మళ్ళీ తాను అనుకున్న పని అయిపోతే శరీరాన్ని వదిలేసి మళ్ళీ పైకి వెళ్ళిపోతారు.

ఇక్కడ కనుక సరిగ్గా ఆ జీవితాన్ని ఉపయోగించుకుంటే ఖచ్చితంగా వీళ్ళు ఎంతో గొప్ప ఉన్నతమైన స్థితి పొందగలుగుతారు, ఉన్నత లోకాలు పొందగలుగుతారు. కానీ ఇది అర్థం కాకపోతే నా వాళ్ళు, నావాళ్ళు అనుకుంటూ మమకారం పెంచుకుంటే వాళ్ళ గురించే ఆలోచిస్తారు, తన గురించి ఆలోచించరు.

ఈ మమకారం అన్నది ఆధ్యాత్మిక ఎదుగుదలకు గొప్ప “అవరోధం” అని మొదట్లోనే తెలుసుకున్నాం. ఎందుకంటే మమకారంతో చేయవలసింది ఒకటి, వీళ్ళు చేస్తున్నది ఒకటి.

అందుచేత ఇది ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి, గుర్తుంచుకోవాలి. ఎవ్వరైనా సరే ఊరికే జీవిస్తే అదేదో గొప్ప జీవితం కాదు. చాలామంది ఏమనుకుంటారంటే బాగా సంపాదించి ఏ లోటు లేకుండా జీవిస్తే గొప్పగా జీవించినట్టు అని అనుకుంటారు.

కొంతమంది ముసలి వాళ్ళు, పెద్ద వయసు వచ్చిన వాళ్ళు నా జీవితం వైభవంగా గడిచింది, నాకు ఏ లోటూ లేదు, ఏ ఇబ్బంది లేదు, నా

పిల్లల జీవితం బాగుంది, వాళ్ళూ మంచి పొజిషన్లో ఉన్నారు. నాకు ఏ రకంగా ఇబ్బంది లేదు. అసలు ఇలా వెళ్ళిపోతే చాలు అని అనేవారు కూడా ఉన్నారు.

జీవితం అంతా బాగా జరిగింది, కానీ వీడు వెళ్ళిపోతాడు, వెళ్ళి పోయిన తర్వాత పైన అడుగుతారు. నాయనా నువ్వు ఏమి సంపాదించావు? ఏమి తెచ్చుకున్నావు? అని అడుగుతారు. తీరా చూస్తే సంపాదించింది ఉండదు, తెచ్చుకున్నది కనిపించదు. ఏమీ లేదు అంటాడు. మరి వెళ్ళి ఉపయోగం ఏమిటి? అంటే ఏమీ కనిపించదు. నేనేదో ఇన్ని బిల్డింగ్ లు కట్టాను, ఇన్ని లక్షలు సంపాదించాను లేకపోతే ఇన్ని కోట్లు సంపాదించాను, ఇంతమంది పిల్లల్ని కన్నాను అని చెప్తాడు.

నాయనా! సంపాదించావు, పిల్లల్ని కన్నావు, అన్నీ బాగానే చేశావు కానీ నువ్వు సంపాదించినవి, చేసినవి ఇక్కడికి ఏమైనా నీ కూడా వచ్చాయా? అంటే ఏమీ లేవు, అన్నీ అక్కడే వదిలేసి వచ్చాడు. అలాగే ఇంకా కొంతమంది నాకు ఎన్నో పదవులు వచ్చాయి, నాకు ఎన్నో అవార్డులు వచ్చాయి, రివార్డులు వచ్చాయి, అని చెప్తారు.

నాయనా! అవన్నీ వచ్చేవి కావు, ఇప్పుడు ఆత్మవైన నీకు ఉపయోగ పడేవి కావు. ఆత్మవైన నువ్వు లాభం పొందాలి అంటే ఇంతకు ముందు ఉన్న స్థితి నుంచి ఇంకా ఉన్నత స్థితికి వెళ్ళాలి. అంటే ఖచ్చితంగా నువ్వు జ్ఞానాన్ని సంపాదించుకోవాలి. అలా చేసినప్పుడే నువ్వు ఎంతో ఉన్నతమైన స్థితికి చేరుకోగలవు అని వాళ్ళు చెప్తారు. అప్పుడు వాడు ఆశ్చర్యపోతాడు!

అసలు వాడు శరీరం వదిలిన తరువాత తెలుస్తుంది నేను ఆత్మను అని. అప్పుడు అనుకుంటాడు అరే ఇన్నాళ్ళు శరీరమే నేను అనుకున్నాను కానీ అది నేను కాదన్నమాట.

కానీ ఎవరైతే జీవించి ఉండగానే ఈ విషయం తెలుసుకుంటారో దానికి అనుగుణంగా ఏమి చేయాలో తెలుసుకుంటారు, ఆ పనులేచేసి లాభం

పొందుతారు.

ఇది ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి. పాపం 60 ఏళ్ళు, 70 ఏళ్ళు రాత్రి పగలు కష్టపడి ఎన్నో సంపాదించాడు. కానీ కొద్దిగా కూడా అంటే పూచిక పుల్ల కూడా తీసుకు వెళ్ళలేకపోయాడు.

అయ్యో! వాళ్ళందరి గురించి ఇన్ని చేశానే! వాళ్ళు రాలేదు, వాళ్ళ కోసం చేసినవి రాలేదు. ఎంత నష్టపోయాను అని ఆశ్చర్యపోతాడు. ఎవరి కోసం అయితే ఇన్ని తప్పులు చేశాడో, పాపాలు చేశాడో, ఇవన్నీ సంపాదించాడో అవి ఏమీ రాలేదు కానీ చేసిన తప్పులు, పాపాలు వచ్చాయి.

ఇంతకుముందు కంటే దిగజారవలసి వస్తుంది, చాలా బాధ పడతాడు, ఎంత బాధపడినా ఏమీ ఉపయోగం లేదు. అందుచేత మళ్ళీ చెప్తారు. ఇంకేం లాభం లేదు నాయనా! నువ్వు చాలా నష్టపోయావు, అందుచేత కనీసం మరలా వెళ్ళి జ్ఞానం సంపాదించుకునే ప్రయత్నం చెయ్యి అంటారు.

అంటే మళ్ళీ ఇంకో జన్మ తీసుకోవాలి. కానీ తప్పులు, పాపాలు చేయడం వల్ల ఆ పాప కర్మలు తీసుకొని భూమి మీదకి రావాల్సి వస్తుంది. ఎప్పుడైతే ఆ పాపకర్మలు తీసుకొని భూమి మీదకి వస్తాడో ఆ జన్మలో మళ్ళీ ఎన్నో కష్టాలు, ఎన్నో బాధలు, ఎన్నో రోగాలు ఇవన్నీ అనుభవించవలసి వస్తుంది.

చూడండి గత జన్మలో ఏ లోటు లేదు, నేను చాలా అదృష్టవంతుడిని అని చెప్పుకుంటాడు. కాని కొత్త జన్మ ఇంకా హీనమైనది వస్తుంది. కారణం తెచ్చుకున్న కర్మల వల్ల.

అందుచేత ఊరికే ఏదో జీవితం గడిపేయడం కాదు. ఉన్నపుడే ధ్యానం చేసి జ్ఞానం సంపాదించుకోవాలి. చాలామంది అసలు ధ్యానం ఎందుకు చేయాలని అడిగేవాళ్ళు కూడా ఉన్నారు. ఏ లోటు లేని మాకు ధ్యానం ఎందుకు అంటారు.

కానీ గుర్తుపెట్టుకోండి ధ్యానం అన్నది సమస్యల కోసం, రోగాల కోసం లేకపోతే బాధల కోసం కానే కాదు. ధ్యానం జ్ఞానం సంపాదించుకోవడానికి మాత్రమే అని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి. ఆ జ్ఞానమే ఆత్మైన మీకు లాభిస్తుంది. ఇది ఎంత అర్థం అయితే మీరు అంత లాభం పొందుతారు. అందుచేత మమకారమే ఆధ్యాత్మికంగా ఎదగడానికి, జ్ఞాన సంపాదించడానికి పెద్ద అవరోధము అన్న విషయం తెలుసుకోండి.

అటువంటి మమకారం పోవాలి అంటే "మరణించక ముందే మరణించాలి." అంటే మరణించిన తర్వాత జరిగేది ఏమిటో జీవించి ఉన్నప్పుడే తెలుసుకోవాలి. అలా ఎవరైతే తెలుసుకుంటారో ఖచ్చితంగా వాళ్ళు జీవితంలో చేయవలసింది చేస్తారు, చేయకూడనివి చేయరు.

నిజంగా నా విషయంలో చూస్తే 53 సంవత్సరాలు నేను ధనమే గొప్పది అనుకుంటూ, అందరికంటే ఎంత సంపాదిస్తే అంత గొప్ప అనుకుంటూ ధన సంపాదన మీదే దృష్టి పెట్టి రాత్రి పగలు కష్టపడి ఎన్నో కోట్లు సంపాదించాను.

ఎన్ని సంపాదించినా, ఏం చేసినా చివరికి పత్రిగారు పరిచయం అయ్యాక అర్థమైంది. ఆయన నువ్వు దేహం కాదు – నువ్వు ఆత్మ అన్నారు. అప్పుడు ఆశ్చర్యపోయాను! ఏంటి నేను దేహం కాదా? మరి నేను ఆత్మ అయితే ఇంత కాలం నేను కష్టపడి సంపాదించిన ధనం, సంపదలు "ఏమీ ఉపయోగం ఉండదు అన్నది అర్థమయింది."

అరే! ఇన్ని సంవత్సరాల కష్టార్జితం అంతా వృధానా అన్నది అర్థమైంది. అప్పుడు పత్రిగారిని నేను లాభం పొందాలి అంటే ఏం చేయాలని అడిగాను. పత్రిగారు నువ్వు జ్ఞానం సంపాదించుకో అని చెప్పారు.

దానికి ధ్యానం చేయాలి, ఆ ధ్యానం చేస్తూ పుస్తకాలు చదువుతూ, జ్ఞానవంతులతో సాంగత్యం చేస్తూ, ఈ మార్గంలో సేవ చేస్తూ ఉంటే నీ జ్ఞానం

పెరుగుతూ ఉంటుంది అని పత్రిగారు చెప్పడం వల్ల అప్పటి నుంచి ఈ వ్యాపారాలు అన్నీ మానేసి జ్ఞాన సంపాదన మీదే దృష్టి పెట్టాను.

అంతకుముందు నా వ్యాపారాన్ని వదిలి పెట్టాలంటే ఇష్టం ఉండేది కాదు. పిల్లలు ఎదిగినా కూడా, వాళ్ళు చూసుకుంటున్నా కూడా, వదిలేయమన్నా కూడా వదలడానికి ఇష్టపడలేదు. వాళ్ళు ఏం చేసేస్తారో, ఏమవుతుందో, వ్యాపారంలో నష్టపోతారేమో, సరిగ్గా చేసుకోలేరేమో అని ఎంతసేపు వాళ్ళ మీద ఉండే మమకారంతో వదలలేదు.

ఆ మమకారంతో అన్నీ వదలకుండా ఉండేవాడిని. కానీ ఎప్పుడైతే పత్రిగారు పరిచయం అయిందో అప్పుడు వాళ్ళని వేరే పంపించేసి, నాయనా! మా పని మేము చేసుకుంటాం. మీ బ్రతుకులు మీరు బ్రతకండి అని వారి మీద మమకారం వదలి వారికి చెప్పడం జరిగింది.

కొద్దిగా ఆ జ్ఞానం సంపాదించుకున్నాక నేను ఎవరు? నా తల్లి ఎవరు? తండ్రి ఎవరు? పిల్లలు ఎవరు? అన్నది పత్రిగారి వల్ల అర్థమైది. మెల్లిగా వారి మీద వున్న మమకారం పోయింది. వాళ్ళ బ్రతుకులు వాళ్ళని జీవించమన్నాను. అప్పటి నుంచి వాళ్ళ వ్యాపారాలు వాళ్ళు చూసుకున్నారు, వాళ్ళ జీవితం వాళ్ళు జీవిస్తున్నారు, మేమిద్దరం మా పని మేము చేసుకుంటున్నాం.

మేము ఆత్మలన్న సంగతి తెలుసుకొని ఆత్మ ఉన్నతికి కావలసినటు వంటి కృషి మేము చేస్తున్నాం. అప్పటినుంచి ఇప్పటిదాకా మరి నాన్ స్టాప్ గా అలా తిరుగుతూనే ఉన్నాం, ఈ జ్ఞానాన్ని అందరికీ బోధిస్తున్నాం, అలాగే ఎన్నో సేవలు చేస్తున్నాం.

అంతకు ముందు నేను దేహం అనుకున్నప్పుడు ఎంత కష్టపడ్డానో! నేను ఆత్మను అని తెలుసుకున్న తర్వాత ఆత్మ కోసం అంతే కష్టపడుతున్నాను. ఎందుకంటే ఇది చాలా మంచి అవకాశం, ఇక్కడ బద్ధకించి ఏదో సుఖ

పడదామని ఊరికే వృధా చేస్తే ఎంతో నష్టపోతాం. నాకు కావలసింది దేహాన్ని సుఖ పెట్టడం కాదు, కష్టపడితేనే, జ్ఞానం సంపాదించుకుంటేనే ఆత్మైన నేను గొప్పస్థితికి ఎదిగి అసలైన లాభాలు పొందుతాను అని బాగా అర్థమైంది.

ఇప్పుడు కష్టపడకుండా ఉంటే కనుక భవిష్యత్ జన్మలో నువ్వు వద్దన్నా కష్టపడవలసి వస్తుంది, జీవితంలో ఎంతో నష్టపోవల్సి వస్తుంది. అందుచేత ఇది అర్థం చేసుకున్నాను. నేను తర్వాత పడే బాధల కంటే, ఆ కష్టాల కంటే ఇప్పుడే కష్టపడి కష్టం లేని స్థాయికి మనం ఎదిగితే ఇంకా అంతకన్నా కావలసింది ఏముంది? అని తెలుసుకున్నాను.

తెలుసుకున్న తర్వాత దాన్నే అందరికీ చెప్తున్నాను. అందుచేత మీరు కూడా తెలుసుకోవాలి. చూసుకుంటూ తీవ్ర సాధన చేయాలి, చేస్తూ ఉంటే మీకు మెల్లిమెల్లిగా అర్థమవుతుంది. నా జీవితంలో జరిగినట్టుగా మీ పిల్లల మీద ఉన్నటువంటి మమకారం పోతుంది. వాళ్ళు దూరమవుతారు అనే భయం కూడా ఉండదు.

ఏం చేస్తారంటే "తామరాకు మీద నీటి బొట్టులా జీవించ గలుగుతారు." జీవిత మర్మాన్ని తెలుసుకుంటారు. అంటే చూడండి నీటి బొట్టు తామరాకు మీద ఉన్నా దానికి అంటుకోదు. అలాగే సంసారంలో ఉన్న, ఆ ధనం ఉన్నా, పిల్లలు ఉన్నా, వారి మీద మమకారం పెంచుకోరు.

వారితో కలిసి ఉంటారు కానీ వారిమీద మమకారం పెంచుకోరు. మమకారం పెంచుకుంటే అంతా నష్టమే, మమకారం లేకపోతే అంటే అదుపులో ఉంటే అంతా లాభమే. పత్రీజీ ఏమంటారంటే భార్యతో భర్త ఉండవచ్చు, అలాగే భర్తతో భార్య ఉండవచ్చు కానీ వారిమీద మమకారం ఉండకూడదు అంటారు.

అలాగే పిల్లలు ఉండవచ్చు కానీ వారిమీద మమకారం ఉండకూడదు అంటారు. అలాగే ధనం ఉండొచ్చు, సంపాదించుకోవచ్చు కానీ ధనం మీద

మమకారం ఉండకూడదు అని అంటూ ఉంటారు. మరి దీనినే "ఈషణ త్రయము" అని అంటారు. అవి ఎమిటంటే "ధారేషణ, ధనేషణ, పుత్రేషణ."

ధారేషణ అంటే భార్య మీద లేదా భర్త మీద మమకారం, అలాగే ధనేషణ అంటే ధనం మీద మమకారం, పుత్రేషణ అంటే పుత్రుల మీద అంటే పిల్లల మీద మమకారం, ఇవి ఉండకూడదు అంటారు. వాళ్ళతో ఉండొచ్చు, వాళ్ళతో జీవించవచ్చు, వాళ్ళతో కలిసి ఉండొచ్చు కానీ మమకారం ఉండకూడదు.

ఎందుచేతనంటే ఆధ్యాత్మిక ఎదుగుదల కోరుకున్నవారు ఎవ్వరైనా సరే ఈ ఈషణత్రయం నుంచి కూడా బయటపడాలి అంటే వారి మీద మమకారం ఉండకూడదు అంటే వారి మీద వ్యామోహం ఉండకూడదు. దానికి తీవ్ర సాధన చేయాలి, జ్ఞానాన్ని సంపాదించు కోవాలి. ఎవరైతే జ్ఞానాన్ని పొందుతారో ఖచ్చితంగా వాళ్ళు ఈ మమకారం నుంచి బయటపడతారు.

లేకపోతే భార్య మీద కానీ, భర్త మీద కానీ మమకారం ఉంటే వారికోసం తప్పులు చేస్తారు, పాపాలు చేస్తారు, అధర్మంగా వ్యవహరిస్తారు. వాళ్ళ మీద మమకారం వల్ల భవిష్యత్తులో నష్టాల్ని, కష్టాల్ని పొందుతారు.

ఇంకా మమకారం ఉంటే వాళ్ళ కోసం తప్పులు, పాపాలు చేయడం ఒకటి. అలాగే వాళ్ళకి ఏదైనా ఆయినా విపరీతంగా విలపిస్తారు, బాధ పడతారు, చేయవలసినవి మానేస్తారు, సాధించవలసినవి సాధించరు, చివరికి జీవితాన్ని నష్టపెట్టుకుంటారు. ఎందుకు ఇదంతా జరుగుతుంది అంటే మమకారం వల్ల మాత్రమే జరుగుతుంది.

అందుకే "వాల్మీకి జీవిత చరిత్ర" మనం చూస్తే ఆయన ఎన్నో తప్పులు, పాపాలు చేసేవాడు. ఒకసారి నారదుడు ఎదురయ్యి ఎందుకు చేస్తున్నావు అని అడిగాడు? అప్పుడు వాల్మీకి నా భార్య కోసం అన్నాడు. నా భార్యని పోషించవలసిన బాధ్యత నాకు ఉంది కదా? అందుకే ఇవన్నీ చేస్తున్నాను

అని అన్నాడు.

నాయనా! నీ భార్య కోసం ఇన్ని పాపాలు చేస్తున్నావు కదా? నీ పాపంలో ఆవిడ ఏమైనా వాటా పంచుకుంటుందేమో ఒక్కసారి వెళ్ళి అడుగు అన్నాడు. అప్పుడు వాల్మీకి వెళ్ళి అడిగాడు, నీకోసమే కదా నేను ఇన్ని పాపాలు చేస్తున్నాను, మరి నా పాపాల్లో వాటా తీసుకుంటావా? అని అడిగాడు.

అప్పుడు ఆవిడ నీ పాపాలతో నాకేమిటి సంబంధం? నువ్వు ఏది తెస్తే అది నేను తీసుకుంటున్నాను. నువ్వు తీసుకురాకపోతే నాకేమి ఇబ్బంది లేదు, ఆ పాపాలతో నాకేమి సంబంధం లేదు అంది. వాల్మీకికి బుర్ర తిరిగిపోయింది. అప్పుడు వచ్చి నారదుడి కాళ్ళ మీద పడి జరిగింది చెప్పాడు. నారదుడు ఇంక ఇలాంటి పనులు చేయకు, ధ్యానం చెయ్యి అని అన్నాడు. అప్పుడు ఆవిడ మీద ఉన్న మమకారాన్ని వదిలి సాధన చేసి గొప్పఋషి అయ్యాడు.

అలాగే బుద్ధుడు కూడా జీవితంలో సత్యం తెలుసుకోవడానికి, ప్రపంచంలో ఉన్న అందరినీ దుఃఖం నుంచి బయటపడేయడానికి మార్గం తెలుసుకోవడం కోసం రాజ్యాన్ని, భార్యను, ఒక్కగానొక్క పిల్లవాడిని వదిలేసి వెళ్ళిపోయాడు, చివరికి “సత్యాన్ని” తెలుసుకున్నాడు.

నిజంగా మమకారం ఉంటే మరి అంత స్థాయికి వస్తాడా? 2500 సంవత్సరాల క్రితం జన్మించి ఆ స్థాయికి ఎదిగిన బుద్ధుడు చెప్పిన సందేశాలు అప్పటినుంచి ఇప్పటికీ ఎన్ని కోట్ల మందికి లాభించాయి. ఎన్ని కోట్ల మంది లాభపడ్డారో ఒక్కసారి మనం చూడొచ్చు. నిజంగా భార్య మీద మమకారం ఉంటే బయటికి వస్తాడా? సాధనలు చేస్తాడా? ఈ సత్యాన్ని తెలుసుకుంటాడా? లోకానికి ఇంత గొప్ప మార్గాన్ని చూపించగలుగుతాడా? “నిజంగా ఆ మమకారం లేదు కాబట్టే ఇవన్నీ చేయగలిగాడు.”

అందుచేత ఇవన్నీ తెలుసుకోవాలి. అలాగే ధనం మీద మమకారం

ఉంటే, ధన సంపాదన కోసం తప్పులు చేస్తారు, అధర్మంగా వ్యవహరిస్తారు, చేయకూడని పనులు చేస్తారు. దాని ఫలితంగా ఆర్థిక సమస్యలు తెచ్చు కుంటారు, జీవితాన్ని దుఃఖమయం చేసుకుంటారు.

అలాగే పుత్రుల మీద అంటే పిల్లల మీద మమకారం ఉన్నవారు వాళ్ళకి ఏదైనా జరిగినా, దూరమైనా విలవిలలాడిపోతారు కానీ మమకారం లేకపోతే విలవిలలాడరు. వాళ్ళకి ఏదైనా జరిగితే వాళ్ళకి కావాల్సిన సహాయం చేస్తారు, వాళ్ళకి ఏ సేవ చేయాలో అది చేస్తారు, అంతేకానీ ఏడవరు, వాళ్ళు దూరమైనా కూడా బాధపడరు.

తాను ఎవరో తెలుసుకొని తాను సాధించవలసింది ఏదో ఆ పని చేస్తాడు, ఎందుచేతనంటే వాళ్ళూ ఆత్మలే కాబట్టి. వారు వారి జీవితాన్ని తీర్చి దిద్దుకోవడానికి భూమి మీదకి వచ్చారు, ఆ పని అయిపోతే వాళ్ళు వెళ్ళిపోతారు. అంతేగానీ ఒకరికోసం వారు భూమిమీద ఉండరు అని తెలుసుకుంటాడు.

మమకారం లేనివాడు ఇవన్నీ ఆలోచించి తెలుసుకుంటాడు. కానీ జ్ఞానం లేనివాడు మమకారంతో వాళ్ళు పోయారని విపరీతంగా విలపిస్తాడు. మీరు చూడండి అభిమన్యుడు చనిపోయినప్పుడు అర్జునుడు విపరీతమైన మమ కారంతో దుఃఖానికి లోనయ్యాడు.

అప్పుడు కృష్ణుడు చెప్పాడు. నాయనా! నీ కొడుకు అంటున్నావు. నువ్వు పైలోకాల్లో ఉన్న ఆయన్ని కలిసే ఏర్పాట్లు చేస్తాను. నువ్వు వెళ్ళి నీ కొడుకుతో మాట్లాడు, అని అర్జునునితో చెప్పి పంపిస్తాడు.

అక్కడికి వెళ్ళిన తర్వాత అర్జునుడు అభిమన్యుడిని చూసి నేను నీ తండ్రిని నువ్వు రావాలి, నువ్వు వస్తే రాజ్యం ఏలుకోవచ్చు అని చెప్తే అభిమన్యుడు “నువ్వు నాకు తండ్రి ఏంటి? నీలాంటి తండ్రులు ఎంతోమంది ఉన్నారు అన్నాడు. నాకు రావాల్సిన అవసరం లేదు అని అభిమన్యుడు చెప్పాడు. అప్పుడు అర్జునుడికి తల తిరిగింది, కొడుకు మీద ఉన్నటువంటి మమకారాన్ని

వదిలి మరలా యుద్ధానికి సిద్ధమయ్యాడు.

అందుచేత పుత్రుల మీద కానీ, భార్య మీద గానీ, భర్త మీద గాని, ధనం మీద కానీ మమకారం ఉండకూడదు. మరి ఈ విషయమే శ్రీ కృష్ణులవారు భగవద్గీతలో చెప్పడం జరిగింది.

**శ్లో॥ అశోచ్యానన్వ శోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే**
**గతాసూనగతాసూంశ్చ నానుశోచంన్తి పండితాః (భ.గీ. 2-11)**

తాత్పర్యం:- ఓ అర్జునా! నీవు శోకింపతగని వారి గురించి శోకిస్తున్నావు, పైగా తెలివైన వాడిలా మాటలు కూడా పలుకుతున్నావు. పండితులు అంటే జ్ఞానంలో పండినవారు మరణించిన వారి గురించి గాని, జీవించి ఉన్నవారి గురించి కానీ ఎప్పుడు దుఃఖించరు అని ఆయన చెప్పడం జరిగింది.

శ్రీ కృష్ణుడు గొప్ప జ్ఞాని, గొప్ప యోగీశ్వరుడు. అంత గొప్ప జ్ఞాని కాబట్టే ఆయన గీత ద్వారా లోకానికి ఈ విషయం చెప్పాడు. అందుచేత ఇవన్నీ ఎవరు చూపిస్తారు? మమకారం ఉన్నవాడు. ఎవరికి మమకారం ఉంటుంది? అజ్ఞానంలో ఉన్నవాడికి, జ్ఞానం లేని వాడికి ఉంటుంది. అలాగే ఎవరికైతే ఆ జ్ఞానం ఉంటుందో ఆ మమకారం పోతుంది.

మమకారం పోయినప్పుడు మరి ఎవరు పోయినా, ఎవరు దూరమైనా వాళ్ళ గురించి శోకించరు. అదే మమకారం ఉంటే గనుక దుఃఖపడతారు.

అందుకే వశిష్ట మహర్షి "బాహ్యంలో ద్వైతాన్ని, అంతరంలో అద్వైతాన్ని పాటించాలి" అని అన్నారు. అలా పాటించిన వాళ్ళు చాలా సంతోషంగా జీవిస్తారు, ఇహపరాల్లో లాభం పొందుతారు. ఆ స్థితి రావాలి అంటే ఎవరైనా సరే తీవ్ర ధ్యానసాధన చేయాలి, దానితో పాటు జ్ఞానాన్ని సంపాదించుకోవాలి.

ఎందుచేతనంటే బాహ్యంలో ద్వైతము ఉండాలి. అంటే ఇప్పుడు

భార్యా భర్తలు ఉన్నారు, అందుచేత బాహ్యంలో భార్య భార్యగాను, భర్త భర్తగాను జీవించొచ్చు. సంసారం చేసుకోవచ్చు, సంసార సుఖాలు అనుభవించొచ్చు. కానీ అంతరంలో అంటే వాళ్ళ భావంలో ఆ భార్య ఆత్మే, తాను ఆత్మే అని ఉండాలి. అలా ఎప్పుడైతే ఇద్దరు ఒక్కటే అనే భావంతో ఉంటారో వీరిద్దరు ఒకరినొకరు గౌరవించుకుంటారు, ఒకరినొకరు మర్యాదగా చూసుకుంటారు, స్నేహంగా మెలుగుతారు. అలా మెలిగి ఆ జీవితంలో ఎంతో మాధుర్యాన్ని పొందుతారు. "ఇహపరాల్లో" లాభం పొందుతారు అని చెప్పడానికి అదే కారణం.

అలా ఇద్దరు సహకారం చేసుకుంటూ ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకుంటారు. ఆ జ్ఞానాన్ని సంపాదించుకుని పరంలోకి వెళ్ళినప్పుడు వారు జ్ఞానాన్ని పొందడం వల్ల ఇద్దరూ ఉన్నతమైన లోకాలు పొందగలుగుతారు.

అందుచేత మమకారం అన్నది లేకపోతే ఆధ్యాత్మికంగా అంటే ఆత్మపరంగా ఎంతో లాభం పొందుతారు. మరి మమకారం అధిగమించాలి అంటే "జ్ఞానాన్ని" సంపాదించాలి. ఆ జ్ఞానం సంపాదించాలి అంటే "శ్వాస మీద ధ్యాస" ఉంచి ధ్యానం చేయాలి.

ఎవరైతే గంటలు గంటలు ధ్యానం చేయగలుగుతారో జ్ఞానాన్ని సంపాదించుకుని జీవితంలో అంతులేని లాభం పొందుతారు. అందుచేత జ్ఞానాన్ని సంపాదించుకొని ఈ మమకారం నుంచి బయటపడండి.

::2::

# 'నా' 'మా'లు తీసేయాలి

**పత్రి గారు చాలా సార్లు, 'నా''మా'లు వదలాలని చెప్తూ ఉంటారు. నామాలు అంటే నాది, మాది, ఈ రెండూ తీసేయాలి.**

చిట్ట చివరకు తొలగించుకోవలసినవి ఈ రెండే. ఎన్ని జన్మలెత్తండి 'నా''మా'లు తీసేదాకా మోక్షం అన్నది రాదు. అవి ఏం మాత్రం ఉన్నా మోక్షం పొందలేరు. నా అంటే 'అహంకారం', మా అంటే 'మమకారం' రెండూ పోవాలి.

ప్రతి ఒక్కరూ నా భార్య, నా భర్త, నా పిల్లలు, నా మనుమలు, నా ధనం, నా సంపదలు అనుకొంటూ వుంటారు, ఎందుచేతనంటే మమకారం. చాలా మంది పిల్లలను, ఇంకా వయస్సు పెరిగి పెద్దవారు అయితే మనుమళ్ళను చూసుకుంటూ తమ అంటే ఆత్మ ఎదుగుదలను నిర్లక్ష్యం చేస్తున్నారు. వారి సమయం అంతా వాళ్ళ కోసమే కేటాయిస్తున్నారు.

వారి గురించి అంటే ఆత్మ గురించి అస్సలు ఆలోచించడం లేదు. అన్నీ వదులుకొని పిల్లల మీదే దృష్టి పెట్టుకుని పెంచుతారు, పెళ్ళిళ్ళు చేస్తారు. తర్వాత అయినా ఆత్మ గురించి ఆలోచిస్తారా? అంటే ఆలోచించరు.

ఎంత సేపూ దేహం నేను అనుకుంటారు. నేను దేహం కాదు, నేను ఆత్మను అన్న అవగాహన వుండదు. అలా కూతురు కోసం, కొడుకు కోసం, లేదా మనువళ్ళ కోసం వీరి జీవితాన్ని త్యాగం చేస్తారు, ఎంత దురదృష్టం.

మన సొసైటీలో చాలామంది ఏమంటారు అంటే, ఏమీ లేదండి అమ్మాయి పెళ్ళి అయిపోతే, అబ్బాయి పెళ్ళి అయిపోతే, ఇక నాకు పని లేదు, నేను దీని మీదే ఉంటాను అంటారు. మొత్తం మీద 5ఏళ్ళకో, 10 ఏళ్ళకో పెళ్ళి అవుతుంది.

కాని తరువాత ఏమోనండి మళ్ళీ బాధ్యత మీద పడింది అంటారు.

అమ్మాయి పెళ్లి చేశాక అమ్మాయి జాబ్ సంపాదించుకొని అమ్మాయి జాబ్‌కి వెళ్ళిపోతుంది, అల్లుడు ఉద్యోగానికి వెళ్ళిపోతాడు. వీరిద్దరూ కలిసి పెళ్ళి చేసుకుని పిల్లలను పుట్టిస్తారు. ఆ పిల్లలను వీరికి అప్ప చెపుతారు, ఆ పిల్లల్ని వీరు పెంచుతారు.

వీరు పిల్లల పెళ్ళి అయితే బాధ్యతలు తీరిపోతాయి అనుకుంటారు, కాని మనవల బాధ్యతలు. అన్నీ తీరేసరికి వీరు ముసలి వారు అవుతారు. అప్పుడు ధ్యానం చెయ్యాలన్నా చెయ్యలేరు, అన్నిరకాల ఇబ్బందులు వస్తాయి. ఒక రకంగా వారి జీవితమే నష్టపోయిన వారు అవుతారు. ఈ విషయం వారికి చనిపోయిన తర్వాత తెలుస్తుంది. కానీ జీవించి ఉన్నప్పుడు ఇవేమీ అర్థం కావు, ఎంతసేపు బాధ్యతలు, బాధ్యతలు అంటారు. కానీ నేను ఆత్మ, నాకు ఆత్మ బాధ్యత ముఖ్యము అన్న విషయం వారికి తెలియదు.

అందుకే అలాంటి వారు కాస్త ముందుగా ఇవన్నీ తెలుసుకుని జాగ్రత్త పడాలి, తమ పిల్లలకి నిర్మొహమాటంగా చెప్పాలి. నా బాధ్యత తీరిపోయింది, నీ పిల్లలు నీ బాధ్యత, వారిని నువ్వు చూసుకోవాల్సిందే! ఇప్పటికైనా నా పని నన్ను చేసుకోనివ్వు అని చెప్పాలి.

ఒకవేళ చెప్పలేకపోతే అది నీ అజ్ఞానం, నీ పిల్లల మీద ఉన్న మమకారం. అందుకే అంటారు మమకారం ఉంటే ఆధ్యాత్మికంగా ఎదగలేరు అని.

అలాగే భర్త మీద, భార్య మీద మమకారం ఉన్నా కూడా ఆధ్యాత్మికంగా ఎదగలేరు. కారణం వారి మీదే ఎక్కువ దృష్టి పెట్టడం వల్ల ధ్యానసాధన, అశ్రద్ధ చేస్తారు, వారి కోసం పాపాలు చేస్తారు. ఇంకా కొంతమందికి ధనం మీద మమకారం ఉంటుంది, ఎంత సంపాదించినా తృప్తి ఉండదు. ఎవరికి దానం చెయ్యలేరు, పంచలేరు, ఆత్మ సేవలు చెయ్యలేరు, అలా ఎంతో నష్టపోతారు. ఆ ధనసంపాదన కోసం చెయ్యకూడని పాపాలు

కూడా చేస్తారు, కష్టాలు తెచ్చుకుంటారు.

అందుకే అపార జ్ఞాన సంపన్నులు, యోగీశ్వరులు అయినటువంటి ఆది శంకరాచార్యుల వారు భజగోవిందంలో ఏమన్నారంటే?

**శ్లో॥ కస్త్వం కోహం కుత ఆయాత:**
**కామే జననీ కోమే తాత:!**
**ఇతి పరిభావయ సర్వ మసారం**
**విశ్వం త్యక్త్వా స్వప్న విచారమ్"**

అంటే "నీవు ఎవరు? నేనెవడను? నేనెక్కడ నుంచి వచ్చాను? నా యొక్క తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? సారహీనమైన, స్వప్నతుల్యమైన ఈ విశ్వాన్ని ఈ విధమైన విచారణ ద్వారా విడిచి పెట్టాలి". అన్నారు.

అందుచేత జీవితంలో ప్రతి ఒక్కరూ ఈ విచారణ చెయ్యాలి.

అసలు నీవు ఎవరు? నీ భార్య ఎవరు? నీ భర్త ఎవరు? నీ పిల్లలు ఎవరు? నేనెవరిని?

ముందు ఈ ప్రశ్నలు వేసుకొని సమాధానాలు సంపాదించుకోవాలి. నేను స్త్రీని, పురుషుడిని, నా భర్త, నా భార్య, నా పిల్లలు అనుకొంటారు. కాని నువ్వు ఎవరో నీకు అర్థం అయితే నీ భార్య ఎవరో అర్థం అవుతుంది, నీ భర్త ఎవరో అర్థం అవుతుంది, నీ పిల్లలు ఎవరో అర్థం అవుతుంది. ఈ విచారణ చేస్తే ఖచ్చితంగా నీకు అర్థం అవుతుంది.

ఇవన్నీ నాకు 20 సంవత్సరాల క్రితం పత్రి గారి వల్ల అర్థమైంది. అంతకు ముందు అందరిలాగే నేను అనుకున్నాను. నేను పురుషుడిని, నేను రాఘవరావుని అని అనుకున్నాను. తర్వాత పత్రిగారు పరిచయం అయ్యాక శంకరాచార్యులు వారు అన్నట్లు విచారణ చేశాను. అప్పుడు అర్థమైంది "నేను దేహం కాదు నేను ఆత్మను" అని.

కొంతమందికి అనిపిస్తుంది ఎందుకొచ్చిందీ తలకాయ నొప్పి?

ఎవరికి కావాలి ఈ గోల? ఈ పాట్లు అన్నీ ఎవరు పడతారు? ఇవి అన్ని ఎవరు ఆలోచించగలరు? ఎవరికి తెలుస్తాయి? హాయిగా ఉండక, అని అనుకునే వారు ఈ తలకాయ నొప్పి పడరు. వారికి 300 జన్మలు 350 జన్మలు అలాగే గడిచిపోతాయి. ఎవరికైనా అన్ని జన్మలు దాటితేనే ఆత్మ గురించి ఆలోచన వస్తుంది.

కానీ ఆలోచిస్తే మీకు కూడా అర్థం అవుతుంది. నేను పై లోకాల నుంచి అంటే సూక్ష్మ లోకాల నుంచి వచ్చిన వాడిని, ఆ పైలోకాల నుంచి వచ్చి, తల్లి శరీరంలో తయారయ్యే శిశువులో ప్రవేశించాను అని అర్థమవుతుంది.

మరి అలాంటప్పుడు ఆత్మ అయిన నా యొక్క తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? అంటే నా తల్లి, నా తండ్రి ఒక్కరే ఆయనే పూర్ణాత్మ లేదా పరబ్రహ్మ నుంచి వచ్చిన వాడినే నేను అని అర్థమవుతుంది.

అందుకే జీసస్ క్రైస్ట్ ఆ పరబ్రహ్మను తండ్రి అని పిలుస్తారు.

ఆ పరబ్రహ్మే అందరికీ తండ్రి. మీరు అనుకునే తల్లి, తండ్రి నీ శరీరానికి తల్లిదండ్రులు. ఆత్మ అయిన నీ అసలు తల్లి, తండ్రి ఆ పరబ్రహ్మే. ఇది మీ జ్ఞానం పెరిగితే తప్ప అర్థం కాదు, ఇది అర్థం అయింది అంటే మీ జీవితం ధన్యమే.

అసలు శరీరమే నువ్వు కానప్పుడు, ఈ శరీరానికి తల్లిదండ్రులు నీకు తల్లిదండ్రులు ఎలా అవుతారు? శరీరం నువ్వు అయితే, వారిద్దరూ నీకు తల్లిదండ్రులు. నువ్వు ముందు విచారణ చేసి ఇది నిర్ధారణ చేసుకో! నువ్వు ఆత్మవు. నేను అందుకే పోస్టర్ తయారు చేయించాను **"నేను దేహం కాదు, నేను ఆత్మను"** అని

శంకరాచార్యులవారు ఇంకా ఏమన్నారు అంటే ఈ సారహీనమైన, స్వప్నతుల్యమైన ఈ విశ్వాన్ని, ఈ ప్రపంచాన్ని ఈ విధమైన విచారణ ద్వారా విడిచి పెట్టాలి అన్నారు. నీవు ఏదైతే గొప్పది అని ఊహించు కుంటున్నావో

అది ఒక స్వప్నం లాంటిది అని చెప్తున్నారు. చూడండి స్వప్నం చూస్తున్నంత సేపూ నిజమే అని అనిపిస్తుంది, కానీ మేలుకోగానే ఏదీ ఉండదు, ఓ ఇది కలా? నిజం కాదా? అని అప్పుడు తెలుస్తుంది.

అలాగే ఇప్పుడు జరుగుతున్నది అంతా నిజమని అనుకుంటారు. నాకు భర్త ఉన్నాడు, నాకు పిల్లలు ఉన్నారు, నాకు ఇల్లు ఉంది, నాకు ఇన్ని సంపదలు ఉన్నాయి, ఈ అపార్ట్మెంట్ నాది అని అనుకుంటారు. కాని మరణించగానే తెలుస్తుంది, ఒక్కటీ ఉండదు. అప్పుడు అనుకుంటారు అరె! నేను నిజం అనుకున్నానే, ఏవి లేవే! ఎవ్వరూ లేరు, ఏదీ లేదు, ఆఖరికి నా దేహం కూడా లేదు, అంటే దేహం నేను కాదా? నేను ఆత్మనా అన్నది అర్థం అవుతుంది.

చూస్తే జరిగింది అంతా కలలా అనిపిస్తుంది. ఇది చనిపోయిన వెంటనే తెలుస్తుంది. నిద్రనుంచి మేలుకోగానే కలలో జరిగింది అంతా ఉత్తిది అని ఎలా తెలుస్తుందో! చనిపోయాక జరిగింది అంతా ఉత్తిది అని తెలుస్తుంది. అదే శంకరాచార్యుల వారు చెప్పారు. నాయనా ఇదంతా ఏమీ లేదు, సారహీనమైనది, స్వప్నం లాంటిది అన్నారు.

అందుచేత ఈ ప్రపంచాన్ని, దీని మీద ఉండే మమకారాన్ని వదులు కోవాలి, వాస్తవాన్ని తెలుసుకోవాలి. ఏవైతే చూసి నావి, మావి అని అనుకుంటున్నావో! ఇలాంటి విచారణ ద్వారా తెలుసుకోవాలి అన్నారు.

ఎవరైతే ఒక రమణ మహర్షి చెప్పినట్లు, శంకరాచార్యుల వారు చెప్పినట్లు ఇలాంటి విచారణ చేస్తారో! వారు గొప్ప జ్ఞాన సంపన్నులు అవుతారు, లోకంలోనే గొప్పవారు అవుతారు, ఎంతోమందికి ఆదర్శ ప్రాయులు అవుతారు.

రమణ మహర్షి గారు ఉన్నప్పుడు ఆయన ఆశ్రమానికి చాలా తక్కువ మంది వచ్చేవారు. ప్రస్తుతం గిరి ప్రదక్షణ అని ప్రతి పౌర్ణమికి లక్షల కొద్ది వస్తున్నారు, గిరి ప్రదక్షిణలు చేస్తున్నారు. మరి శంకరాచార్యుల వారు ఏర్పాటు

చేసిన పీఠాలకు ఎన్ని లక్షల మంది వెళ్తున్నారు?

చూడండి ఎంత సీఎం అయినా, ఎంత పీఎం అయినా సరే పదవి పోగానే, చనిపోగానే వారిని తలుచుకునే వారే ఉండరు. కానీ సత్యాన్ని తెలుసుకున్న వారు, జ్ఞానాన్ని పొందిన వారు, సత్యాన్ని బోధించేవారు యుగాలు మారినా లోకం గుర్తించుకుంటూనే ఉంటుంది, వారిని ఆదర్శంగా తీసుకుంటూనే ఉంటుంది.

అందుచేత మమకారం వదలాలి. అప్పుడే ఆధ్యాత్మికంగా, జ్ఞానపరంగా ఎంతో ఎదుగుతారు. తెలుసుకో, "నీవే లేనపుడు నీ వాళ్ళు ఎక్కడ వుంటారు?" ఇవన్నీ 'మా'వి అంటావు, అసలు అవి ఎక్కడ వుంటాయి. అందుచేత 'నా' వాళ్ళు వేరు 'మా'వి అంటూ ఏవీ లేవు అని తెలుసుకుని, ఆ 'నా' 'మా' లు తీసేసి వాటి మీద మమకారం లేకుండా, నేను ఆత్మను అన్నది తెలుసు కుని ఆత్మకు లాభించే జ్ఞానం సంపాదించుకో! 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం చెయ్యి.




బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో...
తటవర్తి వీరరాఘవరావు, శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులచే

**ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం**

*భీమవరంలో ప్రతీ నెలా 1, 2, 3 తేదీలలో పూర్తి రెసిడెన్షియల్ పద్ధతిన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం నిర్వహించబడుతుంది. ఎన్ని రోజులు ధ్యానం చేసినా ధ్యానంలో పురోగతి సాధించలేనివారు, ఆలోచనలతో ఇబ్బంది పడేవారు ఈ శిబిరంలో పాల్గొంటే ఒకే సిట్టింగులో మూడు లేక నాలుగు గంటలు ధ్యానం చేయగల స్థితికి చేరుకుంటారు. పరిమిత సభ్యులకు మాత్రమే అవకాశం ఉన్నందున ముందుగా మీ పేర్లు నమోదు చేసుకోండి.*

*నిర్వహించు ప్రదేశం: శ్రీ వెంకటేశ్వరస్వామి వారి మందిరం, నరసింహపురం, ఉండి రోడ్, భీమవరం.*

*ప్రవేశం : మూడు రోజులకు భోజనం, వసతి ఉచితం*

రిజిస్ట్రేషన్ కొరకు : ***సింధూర, సెల్: 8555995217***

::3::

# భ్రాంతి, మోహాలు వదలాలి!

ఆత్మ అయిన తాను భూమి మీదికి వచ్చింది, ఈ దేహం తీసుకొన్నది, కారణం ఒకటైతే ఈ మమకారం వల్ల చేస్తున్నది ఇంకొకటి. ఓ రకంగా చెప్పాలంటే మొత్తం మానవుని యొక్క జీవితం 60, 70, లేకపోతే 80 ఉండవచ్చు కాని చేయవలసింది ఒకటి, చేస్తున్నది ఒకటి. ఇదే చాలా విచిత్రం.

ఈ మమకారం మూడు రకాలు, వాటినే ఈషణ త్రయం అంటారు.

ధారేషణ అంటే భార్య మీద, లేకపోతే భర్త మీద మమకారం, ధనేషణ అంటే ధనం మీద మమకారం, పుత్రేషణ అంటే పిల్లల మీద మమకారం.

శంకరాచార్యుల వారు ఇంకా ఏమన్నారంటే?

**"కాతే కాంతా కస్తే పుత్రః**
**సంసారో యమ తీవ విచిత్రః ?**
**కస్యత్వం క: కుత ఆయాత:**
**తత్వం చింతయ తదిహ భ్రాత: ॥"**

ఆయన ఏమని చెప్తున్నారంటే! ఓయి సోదరుడా! ఎవరు నీ భార్య? నీ పుత్రులు ఎవరు? ఈ సంసారం అత్యంత విచిత్రమైనది. ఇంతకీ నీవు ఎవరికి చెందిన వాడివి? నువ్వు ఎక్కడి నుండి వచ్చావు?

ఈ తత్వ విచారణ చేస్తే ఈ భ్రాంతి మోహాలన్నీ పటాపంచలవుతాయి. నా భార్య, నా భర్త, నా కొడుకు, నా కూతురు అని అంటూ వాళ్ళ కోసమే జీవితమంతా వెచ్చిస్తారు, కష్టపడుతూ ఉంటారు, తప్పులు చేస్తారు, పాపాలు చేస్తారు, చెయ్యకూడని పనులు చేస్తారు, చెయ్యవలసినవి మానేస్తారు, అలాంటి ఈ సంసారం అత్యంత విచిత్రమైనది నాయనా, అని అంటున్నారు శంకరాచార్యులవారు.

అసలు ఇంతకీ నువ్వు ఎవరికి చెందిన వాడివి? నువ్వు ఎక్కడి నుంచి ఇక్కడికి వచ్చావు? ఇవన్నీ ఆలోచించమని అంటున్నారు ఆయన. ఇవన్నీ ఎప్పుడు అర్థమవుతాయి అంటే రమణ మహర్షి చెప్పినట్లు, పత్రి గారు చెప్పినట్లు నేను ఎవరు? అన్నది తెలుసుకుంటే అర్థమౌతాయి. నేను ఆత్మను, ఇతరులు కూడా ఆత్మలు అనే సంగతి తెలుస్తుంది. ఎక్కడినుండి వచ్చారు అంటే? ఆ పూర్ణాత్మ నుంచి కానీ, మూలాత్మ నుంచి కానీ వచ్చారు అన్నది అర్థమౌతుంది.

అంటే ఆత్మ అయిన నువ్వు ఈ దేహాన్ని తీసుకోవడానికి కారణం నువ్వు ఎవరో తెలుసుకోవడానికి, ఈ మాయా ప్రపంచంలో ప్రవేశ పెట్టబడ్డావు. నీ తండ్రియైన ఆ మూలాత్మ, నీకు ఈ పరీక్ష పెట్టాడు. అది తెలుసుకుంటే నీ పరీక్ష అయిపోతుంది, ఇక నువ్వు భూమి మీదకి రానక్కర్లేదు, నీకు దేహం అవసరం లేదు.

కానీ జన్మ ఉంటే మటుకు దుఃఖం ఉంటుంది. నువ్వు ఈ జ్ఞానం గాని, బుద్ధి గాని సంపాదించు కోకపోతే ఈ దుఃఖం జన్మ జన్మలకి పెరిగిపోతూ ఉంటుంది. ఎలాంటి పరిస్థితి వస్తుంది అంటే ఇక నేను జీవించలేను, నావల్ల కాదు, నేను చనిపోతాను అని ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల నుంచి బయటపడాలి అంటే, శంకరాచార్యుల వారు చెప్పినట్లు తత్వ విచారణ చేయాలి. తత్వ విచారణ అంటే ఆత్మ విచారణ చేసి నిన్ను నువ్వు తెలుసుకోవాలి, నేను ఆత్మను అన్న సంగతి తెలుసుకోవాలి.

అందరూ ఆత్మలే నీ పిల్లలూ ఆత్మలే, వారు వేరే లోకాల నుంచి వచ్చారు, నువ్వు ఎలా సృష్టింపబడ్డావో, వారూ అలానే సృష్టింపబడ్డారు. నిన్ను నువ్వు తెలుసుకోవడానికి నువ్వు ఎలా భూమ్మీదికి వచ్చావో, వారు అలాగే వచ్చారు. కొంచెం వెనక, ముందు ఉంటాయి. నువ్వు రావడానికి 350 జన్మలు పట్టింది, నీ భర్త రావడానికి 200 జన్మలే పట్టొచ్చు, నీ పిల్లలు రావడానికి ఏ 250 జన్మలు ఉండొచ్చు, కానీ ముందు వెనుకలు ఉంటాయి.

నీ లక్ష్యము ఏమిటో వాళ్ళ లక్ష్యమూ అదే, నువ్వు ఏం చేయాలో వాళ్ళు అదే చేయాలి, అంతే తప్ప అంతకన్నా ఇంకేమీ లేదు. కానీ భూమిమీదకి వచ్చి శరీరం తీసుకున్నాక మానవుడు మనుగడ సాగించాలి అంటే, ఒక్కడివల్ల సాధ్యం కాదు. రకరకాల అనుభవాలు పొందాలి. అందుచేత ప్రతి ఒక్కరికి తోడు ఉండాలి, అంటే భార్యకి భర్త, భర్తకి భార్య ఉండాలి.

ఈ తోడు ఎందుకంటే? ఎవరూ ఒక్క జన్మలోనే లక్ష్యాన్ని సాధించ లేరు, కనీసం నాలుగు, ఐదు వందల జన్మలు పడుతుందని పత్రిగారు చెప్పారు. అందుచేత, ప్రతి జన్మలో కొంత నేర్చుకుని నిష్క్రమిస్తారు, మళ్ళీ వస్తారు, ఇలా జరుగుతూ ఉంటుంది. అలా నాలుగు ఐదు వందల జన్మలు తీసుకోవాల్సి వస్తుంది. ఒకవేళ వీరు బుద్ధి ఉపయోగించి, నేర్చుకోకపోతే ఇంకా ఎక్కువ జన్మలైనా పట్టొచ్చు.

కానీ జన్మ అంటే నరకమే! చాలామంది అనుకుంటారు, డబ్బు ఉన్న వాళ్ళకి ఏమీ ఉండదని, కానీ డబ్బు ఉన్నా నరకమే, డబ్బు లేకపోయినా నరకమే. అధికారం ఉన్నా నరకమే, అధికారం లేకపోయినా నరకమే. అసలు జన్మ అంటేనే అంత. దీనికి ముఖ్య కారణం మానవుడు అన్నవాడు ఉదయం లేచినప్పటి నుంచి సాయంత్రం పడుకునే దాకా కర్మలు చేస్తూనే ఉంటాడు. మరి సృష్టి సిద్ధాంతంలో ఈ కర్మ సిద్ధాంతం వల్ల దాని ఫలితం అనుభవిస్తూనే ఉంటాడు. అలా పుణ్యకర్మలూ చేస్తారు, పాప కర్మలూ చేస్తారు.

సహజంగా ప్రారంభ జన్మల్లో పాపకర్మలే ఎక్కువ చేస్తారు, దానివల్ల కష్టాలు వస్తాయి, అవి భరించలేరు. ఒక్కొక్క జన్మ గడిచే కొద్దీ ఈ కర్మలు పెరుగుతూ ఉంటాయి.

మానవుడు ఎన్ని కర్మలు అనుభవించగలడో అన్నీ తీసుకొని, మిగిలిన వన్నీ సంచితంగా ఈ సృష్టిలోనే ఉండిపోతాయి. వాటినే " ఆకాశిక్ రికార్డ్స్ అంటారు. మరు జన్మలో ఆ "ఆకాశిక్ రికార్డ్స్" లో నుండి కొద్దిగా తీసుకొని

వస్తాడు, బాధపడుతూ ఉంటాడు.

పుట్టినప్పుడు సంబరపడతాడు. నా నా అంటూ ఎన్నో సమకూర్చుకుంటాడు. డబ్బు సంపాదిస్తాడు, సంపదలు సంపాదిస్తాడు, భార్యా పిల్లల్ని సంపాదించుకుంటాడు. ఇల్లు వాకిళ్ళు సంపాదించుకుంటాడు, కారు కొంటాడు. అలా ఎన్నో కొంటాడు, అనుభవిస్తూ సడన్ గా నిష్క్రమిస్తాడు. అప్పుడు చూడండి, నా... నా... అనుకుంటూ, ఇన్ని సంపాదించుకొని, అన్నీ వదిలి పెట్టి వెళ్ళవలసి వస్తుంది. ఎంత బాధాకరమో?

అప్పటిదాకా అంతా శాశ్వతం అనుకున్నాడు. ఎన్నాళ్ళు ఉంటానో అన్న ఆలోచన కూడా ఉండదు, నేను పర్మినెంట్ అనే అభిప్రాయంలో వుంటాడు.

విచిత్రం ఏమిటంటే? ప్రతి ఒక్కర్లో ప్రతిరోజు మార్పులు జరుగుతూ ఉంటాయి, కానీ పైకి ఏమీ తెలియదు. నువ్వు ఎలా ఉంటావో! వాళ్ళు అలానే ఉంటారు. కానీ కొన్ని సంవత్సరాలు పోయిన తర్వాత చూస్తే తేడా తెలుస్తుంది. అంత మారిపోయావు అంటారు. కొంతమంది గుర్తుపట్టలేనంతగా మారి పోతారు.

ప్రతి ఒక్కరిలో మార్పు వస్తుంది, బాల్యంలో నుంచి యవ్వనంలోకి వస్తారు, యవ్వనంలో నుంచి మెల్లి మెల్లిగా కౌమారంలోకి వస్తారు, కౌమారం నుంచి వార్ధక్యం లోకి వస్తారు. మీరు గమనించండి మొట్టమొదట నల్ల జుట్టు ఉన్నప్పుడు వాడికి సడన్గా ఒక తెల్ల వెంట్రుక కనిపిస్తుంది, ఆశ్చర్యపోతాడు, ఏమిటి నాకు తెల్ల వెంట్రుక వచ్చింది? అని. అప్పుడు రంగులు వేయడం మొదలు పెడతాడు. ఈ పనులన్నీ చేస్తాడు గాని, నాలో మార్పులు వస్తున్నాయి, నేను ఎప్పటిలాగా లేను, అనే భావన ఉండదు.

దానితో పాటు ఎన్నో మార్పులు ఉంటాయి, శరీరంలో శక్తి సన్నగిల్లుతూ ఉంటుంది, పళ్ళు ఊడిపోతూ ఉంటాయి, శరీరంలో మార్పులు వస్తూ ఉంటాయి, ఇవన్నీ ఆలోచిస్తే అర్థమవుతుంది. ఏమిటి? ఈ మార్పులు,

ఎందుకు వస్తున్నాయి? ఎలా వస్తున్నాయి? ఇదంతా విచిత్రంగా ఉంటుంది.

గడియారం చూస్తే ముందు మెల్లిగా ముల్లు పైకి వెళ్తుంది. పైకి వెళ్ళిన ముల్లు, మళ్ళీ మెల్లిమెల్లిగా క్రిందకి వస్తుంది. అలాగే మానవుడు పుట్టినవాడు ఎదుగుతుంటాడు, శక్తి పెరుగుతూ ఉంటుంది, అన్నీ పెరుగుతూ ఉంటాయి. 30 సంవత్సరాల తర్వాత నుంచి వాడి శక్తి తగ్గడం మొదలవుతుంది, కాని ఇవి ఏమి పైకి కనిపించవు, తెలియవు.

50, 60 వచ్చేసరికి ఇంక వాడు చేసే పనులు చేయలేకపోతుంటాడు. పూర్వంలా నడవలేక పోతాడు, పనిచేయలేడు. అందుకే చాలామంది వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంటారు. ఆ టైంలో ఎన్నో రకాలు అనారోగ్యాలు, జబ్బులు వస్తాయి. ఎందుకు హాయిగా కూర్చోవచ్చు కదా? అనుకుంటారు.

కొంతమంది రిటైర్ అయినా ఇంకా పని చేయాలి, ఇంకా సంపాదించాలి అనుకుని ఆ ఉద్యోగం చేస్తూ, సైడ్ ఇంకా ఏదో ఒకటి చేస్తూ ఉంటారు. చివరకు ఆ ఉద్యోగమే చేయలేని పరిస్థితికి వస్తారు. అప్పుడు ముసలోడిని అయిపోయాను అని అనుకుంటారు.

కాని అర్థం చేసుకోండి, అసలు ఆత్మ అయిన నువ్వు, “నిన్ను నువ్వు తెలుసుకోవడానికి” ఈ శరీరాన్ని తీసుకున్నావు.

ఆత్మయైన నీకు ఇవ్వబడిన అవకాశం. కాని నువ్వు ఆ పని చేయక, నా భార్య, నా భర్త అంటూ, నా పిల్లలు, నా డబ్బు అంటూ నీ శక్తి యుక్తులు, నీ సమయం  అన్ని ఉపయోగిస్తావు. కానీ నువ్వు దేనికి వచ్చావో ఆ పని చేయవు, చివరకు సమయం అయిపోతుంది అనే సంగతి కూడా నీకు అర్థం కాదు.

సహజంగా నీలో వచ్చే మార్పులు చూసి ఇది అర్థం చేసుకోవాలి. కాని ఎంతసేపు నా, నా అంటావు, మా, మా అంటూ నాది, మాది అంటావు, దానితోటే సరిపోతుంది. కొన్నాళ్లకు నువ్వు ఎక్కడున్నావో తెలియదు, అదృశ్యం

అయిపోతావు. అంటే చనిపోతావు. ఎంతో మమకారంతో పోషించిన ఈ శరీరం, బూడిద అయిపోతుంది.

ఈ శరీరంలో నుంచి బయటికి రాగానే, నీకు అర్థం అవుతుంది. అరే! ఇంతా చేసి ఆ మంచం మీద ఉన్నది నేను కాదా? నేను ఆత్మనా? అదే నేను అనుకున్నానే. వాళ్లకి, నాకు సంబంధం లేదా? అనుకుంటావు. కాసేపటికి ఎవరితోటి నాకు సంబంధం లేదు అని అర్థం అవుతుంది. అది నేను తీసుకున్న శరీరము, నేను నా లక్ష్యాన్ని సాధించడం కోసం తీసుకున్న శరీరము. ఆ శరీరంతో నేను నా జ్ఞానాన్ని సంపాదించుకోవాలి, నా గురించి నేను తెలుసుకోవాలి. ఇది దానికోసం ఇవ్వబడినటువంటి శరీరం తప్ప శరీరం నేను కాదు అన్నది అర్థమవుతుంది.

అసలు ఆ శరీరంతో ఇవి అన్నీ తెలుసుకోవలసిన వాడివి, మమకారంతో ఆ పని మానేసి అన్ని పనులు చేస్తావు. ఈ సంసారం మీద మమకారంతో నీ గురించి విస్మరిస్తావు. అశ్రద్ధ చేస్తావు. పైకి వెళ్లాక నేను ఎంత జీవితం వృధా చేశాను అని బాధ పడతావు. అందుకే పత్రి గారు "మరణించక ముందే మరణించాలి" అంటారు.

అంటే మరణించిన తర్వాత ఏం జరుగుతుందో ముందే తెలుసు కోవాలి అంటారు. ఎప్పుడైతే ఈ విషయం తెలుసుకుంటారో, నేను ఆత్మ అని తెలుస్తుంది .ఈ శరీరంతో నాకు సంబంధం లేదు అని తెలుస్తుంది. నా వాళ్ళు అనుకున్న వాళ్ళు ఎవరూ నా వాళ్ళు కాదు అనే సంగతి తెలుస్తుంది, నావి అనుకున్న ఈ ఆస్తులు, అంతస్తులు, డబ్బు, ఈ పదవులు ఏమీ నాకు సంబంధం లేదు అని తెలుస్తుంది. కల ఎలా అదృశ్యం అయిపోతుందో అలా అన్నీ అదృశ్యం అయిపోతాయి.

ఇది కనుక ముందే తెలుసుకుంటే, జీవితంలోఎవరి మీద, వేటి మీద మమకారం పెంచుకోవు, కోరికలకు బానిస కావు, అవసరాలకు పరిమితం

అవుతావు. ఎందుకంటే ఇలా ఆలోచిస్తూ ఉంటే? ఈ విచారణ చేస్తూ ఉంటే? మీకే ఆశ్చర్యం వేస్తుంది. నా వరకు నేను పత్రి గారి మార్గంలోకి వచ్చి 23 సంవత్సరాలు అయ్యింది, అంటే సామాన్యమైన విషయం కాదు. అప్పుడు నా మనవడిని నా కోడలు చంకలో వేసుకొని ఉండేది. వాడికి ఇప్పుడు పిల్లలు. ఇప్పుడు ఆలోచిస్తే 23 సంవత్సరాలు ఎలా గడిచాయో మాకు అర్థం కావట్లేదు, 23 సంవత్సరాలు అయిపోయాయా అని అనిపిస్తుంది. ఒక జనరేషన్ మారిపోయి ఇంకొక జనరేషన్ వచ్చేసింది.

ఇప్పుడు మనవడికి పిల్లలు, మేము పూర్తిగా సమాజానికి దూరం అయిపోయాం. ఇదివరకు ఈ భీమవరం టౌన్‌లో మాకు తెలియని వాళ్ళు అంటూ ఎవరూ ఉండేవారు కాదు. అలాంటి కుటుంబం, నాన్నగారు మునిసిపల్ చైర్మన్ చేశారు, అప్పుడు నేను బాగా యాక్టివ్ గా ఉండేవాడిని, తర్వాత నేను చాంబర్ ప్రెసిడెంట్ గా చేశాను, రైస్ మిల్లర్ సెక్రటరీగా చేశాను. చాలా యాక్టివ్ పార్ట్ ఉండేది, అనేక సంస్థల్లో ఇంచుమించు అందరూ తెలుసు, నాకు తెలియని వాళ్ళు ఎవరూ ఉండేవారు కాదు. ఇప్పుడు నేను జీవించి ఉండగానే చూస్తే భీమవరంలోనే చాలామందికి నేను తెలియదు. ఇప్పుడు నా వయసు స్థాయిలో ఉండేవారు చాలా కొద్దిమందే ఉన్నారు. అసలు వాళ్ళు ఇప్పుడు ఎక్కడున్నారో! తెలియదు. అలా మారిపోయింది సమాజం. అందుచేత వాళ్ళకి నేనేం తెలుస్తాను? అసలు మా కుటుంబంలోనే నేను చాలా మందికి తెలియదు.

ఈ మధ్య ఏదో చావుకి వెళ్ళాను, మా పిల్లలు నన్ను వాళ్ళకి పరిచయం చేస్తున్నారు, నాకు ఆశ్చర్యం వేసింది. మీ తాత రా, ముత్తాతరా అంటూ ఇలా పరిచయం చేస్తున్నారు. అప్పుడు అనుకున్నాను ఓహో ఎలాంటి పరిస్థితి వచ్చింది? అని అనుకున్నాను. నేను ఉండగానే నన్ను మరిచిపోయే పరిస్థితి వచ్చింది, నేను ఎవరో తెలియని పరిస్థితి వచ్చింది. మరి చనిపోతే, నా గురించి

ఇంకేం తెలుస్తుంది చెప్పండి, ఇదే అందరి పరిస్థితి.

బాగా దగ్గరవాళ్ళు కూడా మన గురించి ఆలోచించట్లేదు. ఇంక చనిపోతే మీ గురించి ఆలోచించే వాళ్ళే ఉండరు, ఇది కళ్ళతో చూస్తున్నాం. అందుచేత ఎవరిమీద, వేటిమీద మమకారం పెంచుకుని, ఆత్మైన మిమ్మల్ని మీరు నష్టపెట్టుకోకండి, మీకు లాభించే జ్ఞానం సంపాదించుకోండి, ధ్యానం మానకండి.

పత్రి గారు ఇంకా ఏమి చెప్పారంటే? జీవించి ఉండగానే మరణించిన తర్వాత ఏమి జరుగుతుందో తెలుసుకోమన్నారు. అందుకే నేను దాని గురించి ఒక పుస్తకం కూడా వ్రాయడం జరిగింది, అదే "మరణించక ముందే మరణించాలి" అనే పుస్తకం.

పత్రిగారు చెప్పిన విషయాలు ఆలోచిస్తే అనిపించింది, ఓహో! మరణించక ముందే మరణించడం అంటే ఇలా ఉంటుందన్నమాట అని. ఎందుకంటే? మరణిస్తే అందరూ ఎలా మర్చిపోతారో నాకు మరణించక ముందే అనుభవంలోకి వచ్చింది. నిజంగా చాలామంది మావాళ్ళే మర్చి పోయారు! చాలా విచిత్రం కదా? ఇప్పుడు నా పూర్వపు స్నేహితులు లేరు, పరిచయస్థులు లేరు, బంధువులు లేరు, ఎవరూలేరు. నా ప్రపంచమే వేరుగా ఉంది.

ఈ 23 ఏళ్ల నుంచి నేను ఆత్మ అనుకుంటూ పని చేశాను. ఇప్పుడు ఆధ్యాత్మికంలో జరిగే మార్పులు అన్నీ అర్థమవుతున్నాయి, అలాగే ప్రాపంచికంగా జరిగే మార్పులు అంటే టెక్నాలజీ డెవలప్మెంట్ లు అన్ని చూస్తే ఎంత ఆశ్చర్యం? ఇప్పుడు పిల్లలకు తెలిసినన్ని నాకు తెలియవే అని.

ప్రపంచం అంత మారిపోయింది, ఇంక పైలోకాల్లో ఎన్ని మార్పులో? ప్రస్తుతం ఈ మార్పులు అన్నీ జీవించి ఉండగానే చూస్తున్నాము. అంతేకాదు మీరు బాగా ముసలోళ్ళు అయ్యి, మీ అవసరం లేనప్పుడు, మిమ్మల్ని ఎవరూ

పట్టించుకోనప్పుడు, ఎవరూ మీకు ప్రాముఖ్యం ఇవ్వనప్పుడు, మీతో చెప్పకుండా వాళ్ళ పనులు వాళ్ళు చేసుకుంటున్నప్పుడు మీకు అర్థమవుతుంది. మీరు ఎవరికి సంబంధం లేనట్లుగానే మీరు ఉండిపోతారు. మరి అటువంటి వాళ్ళమీద మమకారం పెంచుకుని తప్పులు, పాపాలు చేయడం ఎందుకు? మీ జీవిత సమయం వారి కోసం ఎందుకు వృధా చేసుకోవడం? మీ అంటే ఆత్మను నష్టపరచుకోవడం, ఇవ్వబడిన జీవితాన్ని నాశనం చేసుకోవడం? ఆలోచించండి? అందుకే మమకారం వదలండి అని చెపుతున్నాను.

వాళ్ళ పనులు వాళ్ళు చేసుకుంటారు, మీ పనులు అంటే ఆత్మపనులు మీరు చేసుకోండి. జీవితాన్ని మమకారంతో, బంధాలతో, బాధ్యతలతో నష్టపెట్టుకోకండి, అవసరాలవరకు వారితో మెలగండి. అక్కరలేని భ్రాంతి, మోహాలు వదలండి.



::4::

# సంసార సాగరాన్ని దాటాలి

మమకారం వల్ల మీకు కష్టాలు రాకపోవచ్చు, కానీ అపారమైన నష్టం కలుగుతుంది. ముందు మీరు అంతా ఆత్మలు అని తెలుసుకోవాలి. ఆత్మలైన మీరు ఆత్మ లాభానికి కృషి చేయాలి, కాని మమకారం వల్ల ఆత్మను నిర్లక్ష్యం చేస్తున్నారు, ఆత్మను పట్టించుకోవట్లేదు. ఎంతసేపూ శరీరానికి, సుఖాలకి, ఈ ప్రపంచానికే ప్రాముఖ్యం ఇస్తూన్నారు.

మరి ఈ సంసార సముద్రాన్ని ఎలా దాటుతారు? ఇందులోనే పడి కొట్టుకుంటుంటే బయటపడేది ఎప్పుడు?

అందుకే మమకారం గురించి ఆది శంకరాచార్యుల వారు, పత్రీజీ లాంటి వాళ్ళు చెప్పిన సందేశాలు జాగ్రత్తగా విని అర్థం చేసుకుంటే మీకు తెలుస్తుంది. లేకపోతే మమకారంతో ఉన్నామన్న సంగతి, నష్టపోతున్నామన్న సంగతి కూడా మీకు తెలియదు.

ఆయన ఏమన్నారంటే?

**శ్లో॥ "కాతేకాంతా ధన గత చింతా**
**వాతుల కిం తవ నాస్తి నియంతా?**
**త్రిజగతి సజ్జన సంగతి రేకా**
**భవతి భవార్ణవతరణే నౌకా॥"**

తా: "ఓ వెర్రివాడా! నీ భార్యను( భర్త) గూర్చి, ధనాన్ని గూర్చి ఎందుకు అంత చింతిస్తావు. ధర్మ పరిపాలన చేసే నియంత లేడనుకున్నావా? అన్నారు.

నియంత అంటే భగవంతుడు, పరబ్రహ్మా. ఈ సృష్టి చేసినవాడు, సృష్టిని నడిపించేవాడు, సృష్టికి మూలమైన వాడు, సృష్టికి ఆధారమైనవాడు.

శంకరాచార్యులవారు త్రికాలాలలోనూ భవసాగరాన్ని అంటే సంసార సాగరాన్ని దాటింపగల నౌక సజ్జన సాంగత్యము మాత్రమేనని తెలుసుకో అన్నారు. అంటే సత్యం గురించి చెప్పగలిగిన వారి సాంగత్యం అని తెలుసు కోవాలి. సత్యము అంటే ఆత్మ, ఆత్మ గురించి, ఆత్మ జ్ఞానం గురించి, ఆత్మ ఉన్నతి గురించి, ఆత్మ లాభం గురించి చెప్పగలిగిన వారి సాంగత్యం. అంతకుమించింది ఇంకేమీ లేదు అని చెప్పారు.

ఆత్మవైన నువ్వు ఈ భవ సాగరాన్ని దాటాలి అంటే ఇంతకన్నా దారి లేదు అని శంకరాచార్యులు చెప్పడమే కాదు, ఆ విషయమే పత్రి గారు పదే పదే చెప్పారు. ఆ పనే ఇప్పుడు మనం అందరం చేసే పని. అందుకే ప్రతిరోజు మనం సజ్జన సాంగత్యం చేస్తున్నాం, ఏదైతే గొప్ప వాళ్ళు చెప్పారో! ఆ గొప్ప పనే మనమంతా చేస్తున్నాం. ఇటువంటి సజ్జన సాంగత్యంలోకి రావాలంటే 350 నుంచి 360 జన్మలు దాటి ఉంటేనే తప్ప జ్ఞానం మీద ఆసక్తి ఉండదు. అసలు భవసాగరంలో ఉన్నామనే సంగతే చాలామందికి తెలియదు. ఏదో సంసారం చేసుకుంటున్నామని అనుకుంటున్నారే గాని సంసార సాగరంలో పడిపోయాం అనే ఆ ఆలోచనే ఎవరికి లేదు.

ఆలోచించండి! సాగరంలో పడిన వాడు ఎన్ని తిప్పలు పడతాడో, ఎన్ని బాధలు పడతాడో చూడండి. ఎంతసేపు ఈదుతూ ఉంటాడో అంతసేపు తేలి ఉంటాడు. అలాగే తేలి ఉండాలంటే ఎంత కష్టం ఆలోచించండి? అదే రకంగా ఉంది మానవుని పని. కష్టాలు లేకుండా ఉండాలి అని ఎంతోప్రయత్నం చేస్తున్నారు. కాని బ్రతకాలంటే రోజూ సమస్యే, ఏదో ఒక గొడవే, ఏదో ఒక ఇబ్బందే .

క్రింద మీద పడి ఏదో ఒక సమస్య నుంచి బయట పడితే, మళ్ళీ తెలియకుండానే ఇంకో సమస్య. పోనీ తనవరకు ఏ సమస్య లేకుండా చేసుకున్నా, తనవారికి ఎవరో ఒకరికి ఏదో కష్టం వస్తుంది. అందుకే సంసారం

సాగరం అన్నారు. కారణం సంసారంలో భర్త, భార్య, పిల్లలు, లేకపోతే తల్లి, తండ్రి, బంధువులు ఎవరికి ఏమైనా మీకే బాధ కదా? అలా ఈది, ఈది శరీరాన్ని వదిలేస్తారు.

కాని హమ్మయ్య అనుకోవడానికి లేదు, ఇలా వెళ్తారు అలా తిరిగి మరుజన్మకు గోడకు కొట్టిన బంతిలా తిరిగి వస్తారు. మళ్లీ జీవితం మామూలే, ఇలా ఎన్నో జన్మల నుంచి జరుగుతుంది, వెళ్లడం – రావడం.

శ్రీకృష్ణులవారు భవద్గీతలో పుట్టిన వాడు గిట్టక మానదు, గిట్టిన వాడు పుట్టక మానదు అని చెప్పారు కదా? అలా అంటే పుట్టడం – చావడం, పుట్టడం – చావడం. ఎంతసేపూ ఈ చావు పుట్టుకలతోనే జీవితం ఉంటుంది. అందుచేత ఎవరైనా చావు పుట్టుకలు లేని స్థితి సంపాదించుకోవాలి, వాడే భవసాగరాన్ని దాటినట్టు.

అందుకే శంకరాచార్యులవారు సంసార సాగరం అన్నారు. సాగరానికి అంతు పంతు ఉండదు. ఎంత ఈదినా తీరం దొరకదే! సరే చనిపోయారు, తీరం దాటాం అనుకుంటారు, కాని చచ్చినోడు అలాగే ఉండిపోతాడా? చచ్చినోడు మళ్ళీ పుడతాడు. ఇలాంటి సంసార సాగరాన్ని దాటించగలిగింది సజ్జన సాంగత్యమే, అంతకన్నా వేరే దారి లేదు అని చెప్తున్నారు శంకరాచార్యులు వారు.

::5::

# మమకారం వల్ల మరణానంతరం కలిగే నష్టం

చూడండి ఒక గోడ మీద మొక్క మొలుస్తుంది నరికేస్తారు, కానీ ఓ పది పదిహేను రోజుల్లో మళ్ళీ మొలకెత్తుతుంది. మళ్ళీ నరుకుతారు, మళ్ళీ మొలకెత్తుతుంది, కారణం మీరు మూలాన్ని ఏమీచేయలేదు.

అందుచేత పైన కనిపించే మొక్కని నరికినా, తొలగించినా, సంబర పడడానికి ఏమీ లేదు.

అలాగే మీకు వచ్చిన కష్టం ఒకటి పోయినా, సంబరపడడానికి లేదు. ఎందుకంటే మీరు మూలం మీద దృష్టి పెట్టలేదు. అందుచేత కొన్నాళ్ళకి మరల ఇంకో కష్టం వస్తుంది, లేకపోతే ఇంకో సమస్య వస్తుంది. మరి తెలివైనవాడు ఎవడు అంటే మూలాన్ని తొలగించుకునేవాడు. ఆ మొక్కకి ఉన్న మూలం వేరు, ఆ వేరుని పెకలించాలి. అవసరమైతే గోడకి బెజ్జం పెట్టైనా సరే ఆ మూలం నుంచి వేరును తీయాలి. అప్పుడు ఆ మొక్క మొలకెత్తదు.

సహజంగా మరణించిన తర్వాత ఎవరైనా తాను దేహం కాదు, ఆత్మ అని స్పష్టంగా తెలుసుకుంటాడు. కాని జీవించి ఉన్నప్పుడు ఎంత చెప్పినా అర్థం కాదు. నువ్వు దేహం కాదు నువ్వు ఆత్మవు అని పెద్దలు, గురువులు ఎంత చెప్పినా అర్థం కాదు. దేహ వ్యామోహంలో పడిపోకూడదు అని చెప్తారు, కాని అర్థం కాదు. కొంతమంది వారి మాటలు అసలు పట్టించుకోరు, కొంతమంది నమ్మరు, కొంతమంది అంగీకరించినా మరల ప్రవర్తన దేహం నేను అన్నట్టుగానే ఉంటుంది.

సహజంగా పత్రి గారు నాకు పరిచయం అయ్యాక ఈ విషయం తెలిసింది. ఎందుకో తెలియదు గానీ నేను బాగా అర్థం చేసుకున్నాను. ఆయన చెప్పడం తోనే బాగా ఆలోచించి ఆయన చెప్పింది కరెక్టే అని అర్థం

చేసుకున్నాను. అప్పుడు మొత్తం నా జీవితం మారిపోయింది. అంతకుముందు ధనం మీద వ్యామోహం ఉండేది, ఎంత సంపాదిస్తే అంత గొప్ప వాళ్ళం, అంత గొప్పగా పేరు ఉంటుంది అని అనుకునేవాణ్ణి. కాని తర్వాత పేరు ఎందుకు? ఏమి చేసుకుంటాను అని అర్థమైంది. కారణం పత్రిగారి వల్ల నేను ఆత్మను అని తెలుసు కున్నాను, ఆత్మకు పేరు ఉపయోగంలేదు అని అర్థం అయ్యింది.

ఎవరికైనా ఆత్మ నేను అన్నది ఇప్పుడు అర్థం కాకపోయినా, మరణించిన తర్వాత ప్రతి ఒక్కరికి తెలుస్తుంది. అందుచేత మమకారం ఉన్నవాడు ఈ కుటుంబం మీద, భార్య మీద, భర్త మీద, ధనం మీద వ్యామోహంతో చేయకూడని పనులు చేసి చనిపోయిన తర్వాత తాను వెళ్ళవలసిన లోకాలకి వెళ్ళడు. తనను పైలోకాలకు తీసుకువెళ్ళడానికి సహాయకులు వచ్చి వాళ్ళు ఎన్ని చెప్పినా వినడు, ఈ భూలోకంలోనే ప్రేతాత్మగా ఉండిపోతాడు.

కాని మమకారం లేని వాడు ఆ పైలోకాలకు సహాయకుల కూడా వెళ్ళిపోతాడు, తర్వాత అక్కడి వాతావరణానికి అలవాటు పడిపోతాడు. మెల్లిగా వాడికి భూలోకంలో ఉన్నటువంటి వాటి మీద కానీ, కుటుంబం మీద కానీ, ధనం మీద కానీ, వ్యామోహం పోతుంది, ఆ పై లోకంలో ఉన్నటువంటి వాతావరణానికి అలవాటుపడి భూలోకంలో ఉన్నవన్నీ మరచి పోతాడు.

భూలోకంలో ఉన్నట్టే అక్కడ కూడా ఎంతోమంది ఉంటారు, అక్కడ వాళ్ళతో పరిచయం అయిన తర్వాత, అక్కడ పరిస్థితులను బట్టి, ఆ తర్వాత చేయవలసింది ఏమిటో! పొందవలసింది ఏమిటో! తన లక్ష్యం ఏమిటో! తాను చేయవలసింది ఏమిటో! అన్న వాటి మీద దృష్టి ఉంటుంది. అంతేకానీ భూలోకంలో ఉన్న తన వాళ్ల మీద, సంసారం మీద, భార్య మీద, పిల్లల మీద ధనం మీద, ఏ మాత్రం ఆలోచన ఉండదు. ఆత్మ అయిన తాను పై లోకాల్లో

ఉన్న వాతావరణంలో ఇమిడి పోతాడు.

గుర్తించుకోండి మమకారం ఉన్నవాడు చనిపోయినా కూడా, భూలోకంలో ప్రేతాత్మగా ఉండిపోతాడు. కొన్ని వందల సంవత్సరాలు, ఇంకా కొంతమంది వేల సంవత్సరాలు జీవితాన్ని, సమయాన్ని వృధా చేసుకుంటాడు. కానీ మమకారం లేని వాడు పైలోకాలకు చేరుకొని, ఆత్మ అయిన తాను తన భవిష్యత్తు గురించి, తన లక్ష్యం గురించి ఆలోచిస్తాడు, వాటి మీద దృష్టి పెడతాడు. అందుచేత మమకారం ఉన్నవాడికి, మమకారం లేనివాడికి ఎంత తేడా ఉంటుందో చూడండి.

అందుకే శంకరాచార్యులు వారు స్పష్టంగా నీ భార్య ఎవరు? నీ భర్త ఎవరు? కొడుకు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చావు ?ఎవరు నువ్వు? ఇవన్నీ ఆలోచించుకో నాయనా అని ఎంత స్పష్టంగా చెప్పారో! ఆయన ఇవేవీ శాశ్వతం కాదు, వీరితో నీకు సంబంధం లేదు, అందుచేత వీటి మీద మమకారం వదిలేయమని ఎన్నో రకాలుగా ఆయన చెప్పారు .

ఇప్పుడు నేను చెప్పేది ఏమిటంటే? ఈ మార్గంలోకి రాకపోతే అది వేరే సంగతి. ఈ మార్గంలోకి వచ్చి, అన్నీ తెలుసుకొని, ఇంకా మమకారం ప్రదర్శిస్తుంటే ఎంత తెలివి తక్కువతనం ఆలోచించండి?

అందుచేత ఈషణ త్రయాన్ని అధిగమించి ధ్యానంలోకి రాగాలిన వాడు చాలా చాలా గొప్పవాడు. వేటి మీద మమకారం లేనివాడు పై లోకాలకు వెళ్లిపోవడమే కాకుండా, అక్కడి వారితో అక్కడ వాతావరణంతో ఇమిడిపోతారు, క్రింద భూమి మీద ఉన్న వారి మీద కానీ, ఉన్న వాటి మీద కానీ సంబంధం ఉండదు.

ఈ విషయం పురాణాల్లో అభిమన్యుని జీవిత చరిత్ర చూస్తే మనకు అర్థం అవుతుంది. భారత యుద్ధంలో చనిపోయిన అభిమన్యుని కలవడానికి శ్రీకృష్ణుని సహాయంతో పైలోకాలకి వెళ్ళిన అర్జునునకు, అభిమన్యుడు నువ్వు

ఏ తండ్రి? అని అడిగిన వెంటనే... అంతా అర్థం చేసుకుని వెంటనే తిరిగి వచ్చి యుద్ధానికి సిద్ధమయ్యాడు.

ఎందుచేతనంటే ఎవరైనా పై లోకాలకు వెళ్ళిన తర్వాత తెలుసు కుంటారు. ఇంతకుముందు నాకు ఎంతోమంది తండ్రులు ఉండేవారు, ఎంతో మంది భార్యలు ఉండేవారు, ఎంతో మంది పిల్లలు, బంధువులు ఉండేవారు అని తెలుస్తుంది.

భూమి మీద ఉంటే తల్లి అయినా, తండ్రి అయినా, భర్త అయినా, భార్య అయినా ఒక్కళ్ళే. కాని పైలోకాలకి వెళ్ళినపుడు స్పష్టంగా తెలుస్తుంది ఇంతకు ముందు ఎన్నో జన్మలు తీసుకున్నానని, ఎంతోమంది తండ్రులు, తల్లులు, భార్యలు, భర్తలు, పిల్లలు ఉండేవారని తెలుస్తుంది. మరి ఇంతమంది ఉంటే, ఎవరి మీద వ్యామోహం పెంచుకుంటారు? ఎవరి మీద మమకారం ఉంటుంది? అందుకే పైన ఉన్నప్పుడు మమకారం ఉండదు. వారికి ఎంతసేపూ తన తర్వాత చేయవలసిన పని మీదే దృష్టి ఉంటుంది, వారి లక్ష్యం మీదే దృష్టి ఉంటుంది.

అందుచేత ఎవరైనా సరే భూలోకంలో ఉన్నంతకాలమే మాయలో ఉంటారు. కానీ మరణించి పైలోకాలకు వెళ్లిన తర్వాత మాయలో ఉండరు. మాయ అన్నది భూలోకంలో ఉన్నంతవరకే! పై లోకంలో మాయ ఉండదు, వాస్తవమే ఉంటుంది.

మాయ అంటే ఉన్నట్టుగా ఉంటుంది కానీ, మరల అదృశ్యమై పోతాయి. మీ కంటికి భూలోకంలో ఏది కనిపిస్తుందో అవి అన్ని ఉండనివే. కాని ఉండనివి అన్నీ ఉండేవి అనుకుంటారు. అందుకే భూలోకంలో ఉంటే మాయలో ఉంటారు అనడానికి కారణం. చూడండి తన దేహం కూడా కొన్నాళ్లకి అదృశ్యమైపోయేదే! కానీ ఉన్నంతకాలం నేను శాశ్వతంగా ఉంటాను అన్నట్టు గానే ప్రవర్తిస్తూ ఉంటారు, అదే ఆశ్చర్యం!

ఇదే కదా ధర్మరాజు యక్షుడి ప్రశ్నలకి సమాధానం చెప్పాడు. "మానవుడు ఎంతోమంది వెళ్ళిపోవడం చూస్తున్నారు, కానీ తాను శాశ్వతంగా ఉండే వాడిలా ప్రవర్తిస్తుంటాడు." నాకు ఆశ్చర్యం కలిగించేది అదే అంటాడు ధర్మరాజు.

అంతేకాదు ఇక్కడ ఉండే సంపదలు నావి అంటాడు, నా భార్య అంటాడు, నా భర్త అంటారు, నా పిల్లలు అంటాడు, వాళ్ళ మీద, అన్నిటిమీద మమకారం పెంచుకుంటాడు. వారి కోసం, వాటి కోసం చెయ్యకూడని పనులు చేస్తాడు, తప్పులు చేస్తాడు, మోసాలు చేస్తాడు. అలా చేసి కష్టాలు, జన్మలు పెంచుకుంటాడు.

భూమిమీదకు వచ్చింది ఒక దానికి, కానీ చేసింది ఇంకొకటి, ఎంత విచిత్రమో చూడండి. మాయ ప్రభావం వల్ల మమకారంలో పడిపోతాడు, నా వాళ్ళు, నా వాళ్ళు అనుకుంటాడు, నా డబ్బు నా డబ్బు అనుకుంటూ మమకారంలో పడిపోతాడు. తాను ఆత్మ అన్నది తాను పొందవలసినది జ్ఞానము అన్నది మర్చిపోతాడు.

అందుచేత ఎవరైనా సరే ఈ మాయా ప్రపంచంలో ఉన్నారు కాబట్టి ఇవన్నీ ఉంటాయి, లేకుండా ఉండవు. కానీ భూలోకంలో ఉన్నప్పుడు, ఎవరైనా సరే, ఈ మాయను తన జ్ఞానం చేత అధిగమించి వాస్తవంలో జీవించాలి. అందుచేత ఎవరైనా ముందు జ్ఞానం పెంచుకోవాలి, మాయ నుంచి బయటపడాలి.

అప్పుడు అన్నిటిమీద వ్యామోహం పోతుంది, మమకారం పోతుంది. అందరితో ఉంటారు కానీ మమకారం ప్రదర్శించరు, తప్పులు, పాపాలు చేయరు. అందుచేత ఎవరైనా సరే భూమి మీద ఉన్నప్పుడు, జ్ఞానం సంపాదించుకునే ప్రయత్నం చేయాలి. అందుకే నేను ప్రతి ఒక్కరికి జ్ఞానం పొందండి, జ్ఞానం సంపాదించుకోండి అని పదే పదే చెప్తుంటాను.

::6::

# స్మశానంలో ఆత్మ తెలుసుకునే చేదునిజాలు

పూర్వం ఒక అందమైన ఆశ్రమం ఉండేది అందులో ఒక గురువు కొంతమంది శిష్యులు ఉండేవారు. ఆ గురువు గొప్ప తప: శక్తి సంపన్నుడు చాలా గొప్పవాడు. ఆ గురువు వద్ద శిష్యుడిగా చేరడానికి చాలా మంది వచ్చేవారు. అలా వచ్చిన వారిలో కొంతమందిని గురువుగారు నేరుగా ఆశ్రమంలోకి చేర్చుకునేవారు.

మరి కొంతమందిని మాత్రం మీరు ఒక రోజు రాత్రి స్మశానంలో గడిపి రండి అప్పుడే మిమ్మల్ని ఆశ్రమంలో చేర్చుకుంటాను అని చెప్పేవాడు. ఇలా కాలం గడుస్తూ ఉండగా ఒక రోజున ఒక వ్యక్తి ఆశ్రమం ముందుకు వచ్చి గురువుగారు మీరు నన్ను మీ శిష్యునిగా చేర్చుకోండి అంటూ అడుగుతాడు.

ఆ గురువు నాయనా నువ్వు నా శిష్యునిగా ఉండాలంటే ఒకరోజు పూర్తిగా స్మశానంలోనే గడపాలి. అలా నువ్వు అక్కడ ఏది చూసినా దాని నుండి నువ్వు ఏమి తెలుసుకున్నా మరుసటి రోజు వచ్చి నాకు వివరించాలి. అలా చేస్తేనే నేను నిన్ను నా ఆశ్రమంలో చేర్చుకుంటాను అని అంటాడు. అది విన్న అతను ఆశ్చర్యపోయాడు గురువుగారు మధ్యాహ్నం అయితే పర్వాలేదు కానీ రాత్రి సమయంలో స్మశానంలో ఉండడం మంచిది కాదు అని అంటాడు.

ఆ గురువు ఎందుకు మంచిది కాదు అక్కడ రాత్రి ఏం జరుగుతుంది అని అడుగుతాడు. అప్పుడు ఆ శిష్యుడు గురువుగారు రాత్రి సమయంలో స్మశానంలో భూత ప్రేతాలు ఉంటాయి. అవి నన్ను ఏమైనా చేయవచ్చు. అప్పుడు గురువుగారు నాయనా మరి నువ్వు ఎప్పుడైనా భూత ప్రేతాలను చూశావా? అని అడిగితే శిష్యుడు లేదు చూడలేదు కానీ నేను విన్నాను అన్నాడు. కొంతమందికి భూతాలు ఆవహిస్తాయి, దయ్యాలు పట్టుకుంటాయి. ఆ

సమయంలో వారు వింత వింతగా ప్రవర్తిస్తారు అని నేను విన్నాను అన్నాడు.

అప్పుడు ఆ గురువుగారు నాయనా ఇవన్నీ కూడా నువ్వు విన్నవి మాత్రమే కదా! మరి వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలి కదా! అందువల్ల నువ్వు ఒక్క పగలు ఒక్క రాత్రి అక్కడే ఉండిచూడు అన్నాడు. ఆ తరువాత భూత ప్రేతాలు ఉన్నాయా? లేవా?అనేది నువ్వే వచ్చి చెప్పు. ఒకవేళ నీకే గనుక ఆ భూతం కనబడితే వాటిని అడిగి వాటి వివరాలు తెలుసుకో అవి ఎలా ఉంటాయి? అవి ఏమి తింటున్నాయి? అనేది తెలుసుకో! ఒకవేళ నీకే గనుక అవి కనబడకపోతే ఇక నీకే తెలిసిపోతుంది కదా భూత ప్రేతాలు లేవు అని. అందువల్ల నువ్వు మాత్రం భయపడకు అక్కడ ఏమి జరిగినా మరిసటి రోజు వచ్చి ఇక్కడ చెప్పు నీ ప్రాణాలకు మాత్రం ఏ హాని జరగదు ధైర్యంగా వెళ్ళు అని అంటాడు.

అప్పుడు ఆ వ్యక్తి సరే గురువుగారు మీరు చెప్పినట్టుగానే నేను ఒకరోజు పగలు రాత్రి స్మశానంలో గడుపుతాను అని అంటాడు. అప్పుడు ఆ గురువు సరే నాయనా ఈ రోజు రాత్రికి ఇక్కడే ఉండి రేపు ఉదయాన్నే స్మశానానికి బయలుదేరు అని అంటాడు. ఆ తరువాత గురువుగారు కొంతమంది శిష్యులను పిలిచి మీరు అతని వెనకాలే స్మశానానికి వెళ్ళండి. అతను ఏం చేస్తున్నాడో గమనించండి. కానీ మీరు అతని వెనకాలే ఉన్నట్టుగా అతనికి తెలియకూడదు అని అంటాడు.

ఆ మరుసటి రోజు ఉదయాన్నే ఆ వ్యక్తి గురువు వద్దకు వెళ్లి గురువుగారు నేను మీరు చెప్పినట్టుగానే స్మశానానికి వెళ్తున్నాను అని అంటాడు. గురువుగారు సరే నాయనా వెళ్ళు అని అంటాడు. ఆ వ్యక్తి స్మశానానికి చేరుకున్నాడు. అతని వెనకాలే అతనికి తెలియకుండా కొంతమంది శిష్యులు కూడా స్మశానానికి చేరుకొని దూరం నుండి అతనిని గమనిస్తున్నారు. అలా ఆ వ్యక్తి ఒక రోజు మొత్తం అక్కడే గడిపి మరుసటి రోజు ఆశ్రమానికి

చేరుకున్నాడు.

అప్పుడు ఆ గురువుగారు అతడిని చూసి ఒక నవ్వు నవ్వి నాయనా నువ్వు పూర్తిగా ఒకరోజు మొత్తం స్మశానంలోనే గడిపావు కదా నువ్వు ఏం చూశావు? దాని నుండి నువ్వు ఏం నేర్చుకున్నావు? ఏం తెలుసుకున్నావో నాకు చెప్పు అని అంటాడు. అప్పుడు ఆ శిష్యుడు గురువుగారు నేను ప్రొద్దున్నే అక్కడికి చేరుకున్నాను. నేను వెళ్ళిన కొద్దిసేపటికే కొంతమంది ఒక శవాన్ని మోసుకు వస్తున్నారు. కొంతమంది మాత్రమే ఆ శవయాత్రలో ఉన్నారు. వారిలో కొంతమంది ఏడుస్తున్నారు. మరి కొంతమంది ఇతను చాలా అదృష్టవంతుడు. ఇతనికి మంచి చావు వచ్చింది. బ్రతికి ఉన్నప్పుడు చాలా మంచి పనులు చేశాడు అని అనుకుంటున్నారు. ఇలా శవాన్ని చితిపై ఉంచి కుమారుడు చితిని అంటించి కొద్దిసేపు అక్కడే ఉన్నాడు.

అలా కొద్దిసేపటి తర్వాత ఒక్కొక్కరుగా అందరూ అక్కడి నుండి వెళ్ళిపోయారు. చివరికి చితికి నిప్పు పెట్టిన కొడుకు కూడా వెళ్ళిపోయాడు. ఆ తరువాత కొద్దిసేపటికే మళ్ళీ రెండు శవయాత్రలు వచ్చాయి. అందులో ఒక శవం ధనవంతులది. దీనిని అందంగా ముస్తాబు చేసి తీసుకు వస్తున్నారు. దాని వెనకాల చాలా మంది వస్తున్నారు. ఇంకోటి పేదవానిది దీనిని సాదా సీదాగా తీసుకు వస్తున్నారు. ఈ శవయాత్రలో చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారు. ధనవంతుని చితిని గంధం చెక్కలతో పేర్చారు. ఇక పేదవాడిది సాధారణ కర్రలతో పేర్చారు. ముందుగా ధనవంతుని చితిని కాల్చారు, ఆ తరువాత పేదవాని చితిని కాల్చారు, ఆ రెండు చితులు కాలుతున్నాయి. ఆ తరువాత అందరూ అక్కడి నుండి వెళ్ళిపోయారు.

కానీ నేను మాత్రం అక్కడే ఉండి రెండు కాలుతున్న శవాలను దీర్ఘంగా చూస్తున్నాను. అప్పుడు ఆ గురువు నాయనా మరి వాటిని చూసి నువ్వు ఏం తెలుసుకున్నావు అని అడుగుతాడు. అప్పుడు ఆ వ్యక్తి గురువుగారు

రెండు చితులు సమానంగానే ఉన్నాయి. ఇద్దరి శరీరాలు ఒకే రకంగా కాలుతున్నాయి. ఆ తరువాత కొద్దిసేపటికే ఇద్దరూ పూర్తిగా కాలిపోయారు. అలా కాలిన తర్వాత మిగిలిన ఇద్దరి బూడిద కూడా ఒకే రకంగా ఉంది. అందులో వేరే తేడా ఏమీ లేదు.

ఆ తరువాత కొద్ది సేపటికే ఒక స్త్రీ యొక్క శవాన్ని తీసుకు వచ్చారు. ఆ స్త్రీ యొక్క భర్త చాలా బాధపడుతున్నాడు. అక్కడికి వచ్చిన వారందరూ కూడా చాలా దుఃఖిస్తున్నారు. అందరూ ఆ స్త్రీ యొక్క భర్తను ఓదారుస్తున్నారు. అందులో కొంతమంది జ్ఞానవంతులు కూడా ఉన్నారు. వారు ఇలా అంటున్నారు. "అందరూ కూడా ఏదో ఒక రోజున ఇక్కడికి రావలసిందే జీవితాన్ని ధర్మబద్ధంగా పరోపకారంగా జీవించాలి. ఎవ్వరికీ ఎప్పుడూ కష్టం కలిగించవద్దు. ధనంపై వ్యామోహం పెంచుకోకూడదు. అంతిమంగా అందరూ స్మశానంలోకి రావలసిందే అంటూ అందరూ అక్కడ నుండి వెళ్ళిపోయారు".

ఆ తరువాత ఎవ్వరూ రాలేదు. నేను రాత్రి మొత్తం అక్కడే ఉండి మరుసటి రోజున మీ ముందుకు వచ్చాను అని అంటాడు. అప్పుడు ఆ గురువుగారు నాయనా మరి నీకు అక్కడ భూత ప్రేతాలు దయ్యాలు లాంటివి ఏమైనా కనిపించాయా? అప్పుడు ఆ వ్యక్తి లేదు కనబడలేదు. నాకైతే అక్కడ ఏ భూత ప్రేతాలు కనబడలేదు. ఆ రాత్రి మొత్తం నాలో నేనే భయపడ్డాను. అక్కడి ఆకుల చప్పుడుకు భయపడ్డాను జంతువులు చేసే శబ్దాలతో భయపడ్డాను కానీ వేరే ఏ భూత ప్రేతాలు నాకు కనబడలేదు అని అంటాడు.

ఆ గురువు సరే ఈరోజు ఆశ్రమంలోనే విశ్రాంతి తీసుకొని మళ్ళీ రేపు ఉదయాన్నే స్మశానానికి వెళ్ళు ఒక్క పగలు ఒక్క రాత్రి అక్కడే గడిపిరా అని అంటాడు. అప్పుడు ఆ వ్యక్తి గురువుగారు మీరు ఏమంటున్నారు? మీరు చెప్పారనే కదా ఒకరోజు మొత్తం నేను స్మశానంలోనే గడిపాను. నాకు ఎంత కష్టంగా ఉందో నాకే తెలుసు నేను మళ్ళీ అక్కడికి వెళ్ళను అని అంటాడు.

ఆ గురువుగారు నాయనా నువ్వు ఏదైతే అతి ముఖ్యమైన విషయాన్ని తెలుసుకోవాలో దానిని నువ్వు ఇంకా తెలుసుకోలేదు. మళ్ళీ ఒకరోజు అక్కడే ఉండు ఈసారి అది నీకు తప్పకుండా తెలుస్తుంది అని అంటాడు.

ఆ వ్యక్తి సరే అని చెప్పి ఆ రోజు ఆశ్రమంలోనే విశ్రాంతి తీసుకొని మరుసటి రోజు ఉదయాన్నే గురువుగారి పాదాలకు నమస్కరించి స్మశానానికి వెళ్ళిపోయాడు. ఆ వ్యక్తి పూర్తిగా ఒక రోజు మొత్తం స్మశానంలోనే గడిపి మరుసటి రోజు గురువుగారి ముందుకు వచ్చి నిలుచున్నాడు. అలా నిలుచున్న ఆ వ్యక్తి కళ్ళల్లో ఏదో తెలుసుకున్నాను అనే ఆనందం గురువుగారికి కనబడింది.

ఆ గురువుగారు నాయనా నువ్వు దేనికోసం అయితే అక్కడికి వెళ్ళావో దానిని పూర్తిగా తెలుసుకున్నావా? అని అడుగుతాడు. అప్పుడు ఆ వ్యక్తి ఆ తెలుసుకున్నాను అని అంటాడు. మరి నువ్వు ఎం తెలుసుకున్నావో చెప్పు అని అంటాడు.

అప్పుడు ఆ వ్యక్తి నిర్మలమైన మనసుతో గురువుగారు సాయంత్రం సమయంలో నన్ను పాడె మీద పడుకోబెట్టుకొని స్మశానానికి తీసుకువస్తున్నారు.

నా వెనకాలే ఒక 15 మంది నడుస్తున్నారు. నన్ను నలుగురు సమానంగా భుజాలపై మోస్తున్నారు. నా తండ్రి నా ముందు నడుస్తున్నాడు. కొంతమంది నాపైన పువ్వులు చల్లుతున్నారు. కొంతమంది బంధువులు నా వెనకాలే నడుస్తున్నారు. అందరూ చాలా దుఃఖిస్తున్నారు. అందరికంటే నా తండ్రి నా తమ్ముడు ఎక్కువగా దుఃఖిస్తున్నారు. అంతమందిలో కొందరు ఎంతో దుఃఖిస్తున్నట్టుగా నటిస్తున్నారు. కొంతమంది మా నాన్నను ఓదారుస్తున్నారు. దూరంగా నిలుచున్న నా తమ్ముడు ఎంతో దుఃఖిస్తున్నారు. కొంతమంది నా తమ్ముని వద్దకు వెళ్లి నాయనా ఇక నువ్వే ఈ ఆస్తి మొత్తానికి ఏకైక వారసుడివి అని చెబుతున్నారు. మరి కొంతమంది అయ్యో ఇలా జరిగి ఉండకూడదు. చాలా చిన్న వయసులోనే మరణించాడు. ఇంకా జీవితంలో అతను ఏమీ

అనుభవించలేదు అని అంటున్నారు.

ఆ తరువాత నాకు అన్ని రకాలుగా చేయవలసిన క్రియలన్నీ పూర్తి చేశారు. ఇవన్నీ కూడా నేను పాడె మీద పడుకొని చూస్తూనే ఉన్నాను. నేను ఆ పాడె మీద నుండి లేవడానికి చాలా ప్రయత్నించాను. కానీ లేవలేక పోయాను. నేను శ్వాస తీసుకోవడానికి చాలా ప్రయత్నిస్తున్నాను. కానీ తీసుకోలేక పోతున్నాను. ఎందుకంటే నాలో ఊపిరి లేదు. నేను నా తండ్రిని పట్టుకొని గట్టిగా గుండెలకు హత్తు కోవాలనుకున్నాను, కానీ నేను లేవలేక పోయాను. నా తమ్మునితో తల్లిదండ్రులను బాగా చూసుకోమని చెబుదాం అనుకున్నాను, కానీ నేను ఏది చేయలేకపోతున్నాను.

ఆ తరువాత నన్ను చితిపై ఉంచి నాపైన కర్రలు ఉంచారు. నా మొహాన్ని కూడా మూసివేశారు. ఇక నాకు బయట ఏమీ కనిపించడం లేదు. నాకు లోపల చాలా బాధ కలుగుతుంది. ఆ కొద్ది సేపటికే నాకు వేడి తగలడం మొదలయ్యింది. ఆ తరువాత నాకు అర్థమైపోయింది. నన్ను కాలుస్తున్నారు, కాళ్ళు చేతులు కాలిపోతున్నాయి. ఎముకలు కాలుతున్నాయి మెల్లి మెల్లిగా అగ్ని ఎక్కువగా మండుతుంది. ఆ మంటల్లోంచి నేను తప్పించుకోవడానికి చాలా ప్రయత్నిస్తున్నాను. నా శక్తినంతా కూడగట్టుకొని ప్రయత్నించిన చూస్తూ ఉండడమే తప్ప నా వల్ల ఏమీ చేత కావడం లేదు. ఇక చివరికి నేను అగ్నిలో పూర్తిగా కాలిపోయాను.

నేను ఆ పూర్తి రాత్రి కాలుతున్న నన్ను నేనే చూసుకుంటున్నాను. ఇక చివరికి నాకు అంతిమ రూపంగా కేవలం బూడిద మాత్రమే మిగిలింది. ఎంతో అందమైన నా శరీరం ఈరోజు ఒంటరిగా ఒక స్మశానంలో బూడిదగా మారిపోయింది. అలా ఆ బూడిదను చూస్తూనే ఆ రాత్రి గడిచిపోయింది. నాకు ఆ రాత్రి ఏ భయం వేయలేదు ఇక ఉదయాన్నే మీ ముందుకు వచ్చాను అని అంటాడు.

ఆ గురువు ఒక నవ్వు నవ్వి నాయనా ఇప్పుడు నా శిష్యుడిగా ఉండే అర్హతను సాధించావు. నువ్వు ఏదైతే తెలుసుకోవాలని నేను కోరుకున్నానో దానిని నువ్వు పూర్తిగా తెలుసుకున్నావు. నాయనా ఒక్కటి మాత్రం జీవితంలో బాగా గుర్తుంచుకో 'జీవితంలో ఏది శాశ్వతం కాదు చివరికి ఏది మిగలదు' అని నువ్వు తెలుసుకున్నావు. ఈ లోకంలో స్మశానానికి వెళ్ళిన ప్రతి వ్యక్తి అందరూ ఇక్కడికి రావలసిందే ఏది శాశ్వతం కాదు అని అనుకుంటారు.

కానీ స్మశానం నుండి బయటకు రాగానే అన్ని మరిచిపోతారు. మళ్ళీ ఇంతకుముందు ఎలా జీవించారో అలాగే జీవిస్తారు. వారిలో ఎలాంటి మార్పు ఉండదు. చెడు పనులే చేస్తారు అధర్మంగానే ఉంటారు. ధనం కోసం ఎన్నో తప్పుడు పనులు చేస్తారు, కానీ స్మశానంలోకి వెళ్ళగానే అన్ని మరిచిపోయి ఎంతో ధర్మాత్ములలాగా నీతి వాక్యాలు మాట్లాడుతారు. నాయనా నువ్వు మొదటిసారి స్మశానానికి వెళ్ళినప్పుడు నువ్వు కూడా అలాగే ఉన్నావు కానీ నువ్వు రెండవసారి వెళ్ళినప్పుడు మాత్రం మనసుతో నీ జీవితాన్ని నువ్వు చూసుకున్నావు.

మనం అనుభవించే అన్ని సుఖాలు,దుఃఖాలు ఏవీ కూడా శాశ్వతం కాదు, అని నువ్వు తెలుసుకున్నావు ప్రతి మానవుడు కూడా ఇది మాత్రమే తెలుసుకోవాలి. ఎవరి జీవితమైనా మంచి చెడు అనే మాటతోనే ముగుస్తుంది. అందుకే నువ్వు వేటి మీద ఆశలు పెంచుకోకుండా ధర్మబద్ధంగా జీవితాన్ని గడుపు అని చెప్పాడు ఆ గురువు.

# పిరమిడ్ మాస్టర్ల 18 ఆదర్శ సూత్రాలు

1. సరియైన ధ్యానం అంటే "ఆనాపానసతి" ధ్యానం చేయడం, అందరి చేతా చేయించడం.
2. సరియైన ఆధ్యాత్మిక పుస్తకాలను చదవడం; వాటినే అందరి చేతా చదివించడం.
3. ధ్యానానుభవాలనూ, పుస్తక జ్ఞానాన్నీ విధిగా అందరూ పరస్పరం పంచుకోవడం.
4. విధిగా పౌర్ణిమ ధ్యానం చేయడం ; అందరిచేతా పౌర్ణమి ధ్యానాన్ని చేయించడం.
5. వీలయినంత మౌనం పాటించడం.
6. వీలయినప్పుడల్లా పిరమిడ్ శక్తిని ఉపయోగించుకోవడం.
7. మందులనూ, డాక్టర్లనూ మర్చిపోండి! స్వీయ ధ్యాన శక్తితోనే, ఎవరిని వారే స్వస్థత పరచుకోవాలి.
8. మాంసాహారం ససేమిరా తినకపోవడం! కోడిగ్రుడ్లు సైతం నిషిద్ధం! శాఖాహారంలోనూ పరిమిత ఆహారమే యుక్తం.
9. ప్రకృతితో సహజీవనం నెరపుతూ వుండాలి; అడవుల్లో, వనసీమల్లో విహార యాత్రలు, ట్రెక్కింగ్‌లు చేస్తూండాలి.
10. ఆధ్యాత్మికతలో ప్రత్యేక వేషధారణ, నామధారణలు లేవు! నామాలు, బొట్లు తదితరాలు ససేమిరా వుండకూడదు!
11. చిన్నప్పటి నుంచే పిల్లలకు ధ్యాన శిక్షణ ఇవ్వడం.
12. ఎవ్వరూ శిష్యులుగా వుండకూడదు.... అందరూ మాస్టర్లుగానే విరాజిల్లాలి.
13. ధ్యాన శిక్షణలో 'డబ్బు ఇచ్చి పుచ్చుకోవడాలు' అన్నది ఏ మాత్రం లేకపోవడం.
14. విగ్రహారాధన కాదు! ఆత్మ సత్యఆరాధనే ముక్తికి మార్గం! జీవించి వున్న మాస్టర్లనూ పూజించకూడదు.
15. ఎవరి సమస్యలను వారే, తమ తమ స్వీయ ఆత్మశక్తిని ఉపయోగించి పరిష్కరించుకోవడం.
16. గృహస్థులుగా వుంటూనే, ఎవరి పనులు వారు చూసుకుంటూనే, జీవన్ముక్తిని సాధించడం.
17. అన్ని గ్రామాల లోనూ, అన్ని పట్టణాలలోనూ విధిగా పిరమిడ్ ధ్యానకేంద్రాలు నెలకొల్పడం.
18. పిరమిడ్ మాస్టర్లందరూ తమ తమ ధ్యానానుభవాలను గ్రంథరూపం చేసి విధిగా ప్రచురించాలి.



# ब्रह्मविध्वरिष्ठ तटवर्ति राज्यलक्ष्मी के हिन्दी किताब

1) एक और जन्म ........................................Rs.160/-
2) साधना में स्थितियाँ.................................. Rs.80/-
3) ज्ञान माला ............................................. Rs.70/-
4) श्री दत्तात्रेय जी का 24 गुरूओं ।................. Rs.70/-
5) अगर मानव को योगी बनना है तो ?............ Rs.60/-
6) गुरु पूर्णिमा का विशिष्टता .......................... Rs.60/-
7) महात्माओं का संदेशों................................ Rs.50/-
8) मानव के कर्तव्यों ..................................... Rs.50/-
9) गुरु पूर्णिमा का विशिष्टता .......................... Rs.50/-
10)शाकाहार ही मानव का आहार है !............... Rs.50/-

## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

# श्री तटवर्ती वीर राघवराव के हिन्दी किताब

| | | |
|---|---|---|
| 1. | आत्म शास्त्र । | Rs.200/- |
| 2. | ध्यान विद्या । | Rs.160/- |
| 3. | भगवद् गीता का सार । | Rs.160/- |
| 4. | सत्य मार्ग । | Rs.160/- |
| 5. | मरने से पहले मरना है। | Rs.130/- |
| 6. | गाईडिंग ध्यान क्यों नहीं ? | Rs.120/- |
| 7. | भगवान कौन है। | Rs.120/- |
| 8. | कर्म सिद्धांत । | Rs.120/- |
| 9. | विज्ञान का अर्थ - निहितार्थ । | Rs.120/- |
| 10. | ब्रह्म ज्ञान । | Rs.100/- |
| 11. | यह जीवन क्यों है ? | Rs.100/- |
| 12. | मेहर बाबा का संदेश । | Rs.100/- |
| 13. | कौन सा ध्यान सही है ? | Rs.100/- |
| 14. | इच्छाओं के कारण होने वाली हानियाँ | Rs.100/- |
| 15. | शंकराचार्य जी का ज्ञान संदेश | Rs.100/- |
| 16. | कठोपनिषद् | Rs.100/- |
| 17. | उपमान ज्ञान संदेश | Rs.100/- |
| 18. | शिरडी साई के संदेशों | Rs.100/- |
| 19. | मरने के बाद, साथ में आने वाले विषयों । | Rs.80/- |
| 20. | भगवत के दृश्यों का अर्थ । | Rs.80/- |
| 21. | आत्म हंतक कौन होता है । | Rs.70/- |
| 22. | स्त्री जन्मों में सीखने वाले विषयों, पुरुष जन्मों में सीखने वाले विषयों। | Rs.70/- |
| 23. | दुख निवारण का मार्ग | Rs.75/- |
| 24. | उत्तम पुरूष | Rs.60/- |
| 25. | आर्थिक स्थिति बढाना है तो ? | Rs.60/- |
| 26. | निर्वाण मार्ग | Rs.60/- |
| 27. | विदुर के संदेशों | Rs.50/- |
| 28. | सत्य | Rs.50/- |
| 29. | क्या हम इस लोक के वासी हैं या परलोक के वासी हैं ? | Rs.50/- |
| 30. | गुरू को पहचानना कैसे ? | Rs.50/- |
| 31. | विद्यार्थियों के विकास के लिए ध्यान विद्या | Rs.50/- |
| 32. | शाकाहार ही मानव का आहार है! | Rs.50/- |
| 33. | ब्रह्मं क्या है ? | Rs.50/- |
| 34. | शंकराचार्य जी का जाग्रत पंचक | Rs.50/- |
| 35. | शंकराचार्य जी का निर्वाण शट्कम | Rs.50/- |
| 36. | चैंपियन बनना हो तो ? | Rs.50/- |
| 37. | तीन प्रकार के जीवन | Rs.50/- |
| 38. | संकल्प अर्थात ? | Rs.40/- |

# Tatavarthy Raghavarao Sir Books in English

| | | |
|---|---|---|
| 1. | Life Science (Part-I) | Rs.120 |
| 2. | Why is Guiding Not Meditation ? | Rs.100 |
| 3. | Which is the right meditation ? | Rs.100 |
| 4. | Die before death! | Rs.120 |
| 5. | The Law of Karma | Rs.100 |
| 6. | Losses caused by Desires | Rs.100 |
| 7. | Benefits of knowing what happens after death | Rs.100 |
| 8. | What is Meditation? | Rs.80 |
| 9. | True Path | Rs.80 |
| 10. | Why soul-knowledge ? | Rs.70 |
| 11. | What comes after death ? | Rs.70 |
| 12. | Learnings through the male and female births | Rs.70 |
| 13. | Who are Soul-murderes? | Rs.70 |
| 14. | How to improve Financial Status ? | Rs.60 |
| 15. | Wisdom is attained only through Meditation | Rs.60 |
| 16. | Brahma Jnan | Rs.60 |
| 17. | What is Intention? | Rs.50 |
| 18. | Why is this life? | Rs.50 |
| 19. | Shankaracharya's Jagrata panchakam | Rs.50 |
| 20. | Vegetarian Food Is Human Food | Rs.50 |
| 21. | Brahman means? | Rs.50 |
| 22. | How to become a master? | Rs.50 |
| 23. | How to become a champion ? | Rs.50 |
| 24. | Truth | Rs.50 |
| 25. | Three types of lives | Rs.50 |
| 26. | Are we residents of this world or the other world? | Rs.40 |
| 27. | Meditation for the Development of Students | Rs.40 |
| 28. | Non violence and vegetarianism | Rs.40 |

| | |
|---|---|
| REBIRTH (Tatavarthy Rajya Lakshmi) | Rs.150 |
| What is Ignorance (Avidya) ? | Rs.70 |

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) మరణించకముందే మరణించాలి - రూ.130/-
9) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం- రూ.120/-
10) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
11) గీతాసందేశం - రూ.120/-
12) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
13) జీవిత సూక్ష్మాలు - రూ.100/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం?- రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు-రూ.90/-
23) కర్మ సిద్ధాంతం - రూ.80/-
24) ధ్యానమంటే ? - రూ.80/-
25) త్రివిధాలు - రూ.80/-
26) ఉత్తమ పురుషుడు - రూ.80/-
27) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
28) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
29) జ్ఞాన జ్యోతి - రూ.70/-
30) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
31) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
32) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
33) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
34) బుద్ధుని సందేశాలు - రూ.70/-
35) భూతదయే దైవత్వం - రూ.70/-
36) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
37) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
38) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
39) ఆశ్చర్యకరమైన విషయాలు -రూ.70/-
40) మానవునిలోని చెడు -రూ.70/-
41) మేడమ్ బ్లావెట్స్కీ సందేశాలు -రూ.70/-
42) చివటం అమ్మవారి సందేశాలు - రూ.70/-
43) మోక్షం అంటే? - రూ.70/-
44) కబీరు సందేశాలు-1 -రూ.70/-
45) మనసు-1 - రూ.70/-
46) మనసు-2 - రూ.70/-
47) కబీరు సందేశాలు-2 -రూ.60/-
48) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
49) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
50) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
51) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
52) అతీంద్రియ శక్తులు - రూ.60/-
53) ఆలోచించండి - రూ.60/-
54) నిర్వాణ మార్గం - రూ.60/-
55) ధ్యానులకు సూచనలు - రూ.60/-
56) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
57) మమకారం - రూ.60/-
58) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-1 - రూ.60/-
59) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-2 - రూ.50/-
60) మాస్టర్‌గా ఎదగాలంటే? -రూ.50/-
61) భగవంతుని ఇష్టులవ్వాలంటే-రూ.50/-
62) సంకల్పమంటే? - రూ.50/-
63) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
64) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
65) మూడురకాల భవిష్యత్తులు -రూ.50/-
66) అరిహంత్ - రూ.50/-
67) బుద్ధి వికసించిన వారి ప్రవర్తన - రూ.50/-
68) భార్యభర్తలు గొడవ పడకూడదంటే - రూ.40/-
69) విదురుని సందేశాలు -రూ.40/-
70) మూడురకాల జీవితాలు -రూ.40/-
71) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
72) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
73) బ్రహ్మం అంటే? -రూ.40/-
74) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
75) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
76) మహాత్ముల సందేశాలు - రూ.40/-
77) సత్యం - రూ.40/-
78) చక్రాలు - రూ.40/-
79) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
80) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
81) మౌన ధ్యానం - రూ.40/-
82) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
83) శాకాహారమే మానవాహారం - రూ.15/-
84) అహింస మరియు శాఖాహారం- రూ.15/-



ఆధ్యాత్మికంగా ఎదగాలన్నా, జీవితంలో దుఃఖం లేకుండా జీవించాలన్నా "మమకారం" అన్నది ఉండకూడదు, మమకారాన్ని అధిగమించాలి. ఎవరైతే అలా జీవిస్తారో జీవితంలో ఆనందంగా జీవిస్తారు, దుఃఖపడరు.

పత్రి గారు చాలా సార్లు, 'నా''మా'లు వదలాలని చెప్తూ ఉంటారు. నామాలు అంటే నాది, మాది, ఈ రెండూ తీసేయాలి.

మనం అనుభవించే అన్ని సుఖాలు, దుఃఖాలు ఏవీ కూడా శాశ్వతం కాదు, ప్రతి మానవుడు కూడా ఇది మాత్రమే తెలుసుకోవాలి. మమకారం వదలాలి. "నీవే లేనపుడు నీ వాళ్ళు ఎక్కడ వుంటారు?" ఇవన్నీ 'మా'వి అంటావు, అసలు అవి ఎక్కడ వుంటాయి. అందుచేత 'నా' వాళ్ళు వేరు 'మా'వి అంటూ ఏవీ లేవు అని తెలుసుకుని, ఆ 'నా' 'మా'లు తీసేసి వాటి మీద మమకారం లేకుండా, నేను ఆత్మను అన్నది తెలుసుకుని ఆత్మకు లాభించే జ్ఞానం సంపాదించుకో! 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం చెయ్యి.

- బ్రహ్మర్షి తటవర్తి వీర రాఘవరావు

రూ.60/-

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**

**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**

**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |
|---|---|---|---|---|